నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప / అన్నమయ్య

31 ఆదివారం, మార్చి 2024 | పేజీలు: 08


## రాష్ట్రంలో వైఎస్సార్సీపీ విజయకేతనం ఎగురవేయాలి

**ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి డిప్యూటీ సీఎం ఎస్ బి అంజద్ బాష**



5 లో

## నాకార్యాచరణ ప్రకటిస్తా: బత్యాల

● కార్యకర్తల నిర్ణయమే నా నిర్ణయం ● నా సీటు ఆయనకు ఇవ్వడం ఏంటి? ● బుజ్జగింపులు లేవు ● రాజంపేట బరిలో ఉంటా ● టిడిపి రాజంపేట టిడిపి ఇన్చార్జ్ బత్యాల



అన్నమయ్యజిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్: కార్యకర్తల నిర్ణయమే నా నిర్ణయమని, వారు ఏం చెప్తే అదే చేస్తానని, వారి అదృష్టం మేరకు భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట ఇంచార్జ్ బత్యాల చెంగల రాయుడు తెలియజేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తరఫున రాజంపేట పార్లమెంటు టికెట్ ను సుగవాసి బాల సుబ్రహ్మణ్యానికి ఇస్తానని చెప్పి ఆ సీటును కిరణ్ కుమార్ రెడ్డికి కేటాయించి, నా సీటును సుగవాసి బాల సుబ్రమణ్యానికి ఎలా ఇస్తారని చంద్రబాబు ను సూటిగా ప్రశ్నించారు. అంటే ఐదేళ్లపాటు కష్ట కాలాల్లో నా దగ్గర పని చేయించుకుని చివరి నిమిషంలో నాకు టికెట్టు ఇవ్వకుండా ఉండడానికి కారణాలేవో తెలపాలని పేర్కొన్నారు. నా నెత్తిన బంగారు కిరీటం పెట్టి బుజ్జ గించినా నాకు ఎమ్మెల్యే టిక్కట్టే కావాలని అంటాను తప్ప వేరే వేరే ఆఫర్లకు ఎంత మాత్రం అంగీకరించే ప్రసక్తే లేదని, సొంత పార్టీ వారే తనకు టిక్కెట్టు రాకుండా చేశారని, ఇందుకు నా ధర్మం నేను పాటిస్తానని తెలిపారు. నా క్యాడర్ తో చర్చించి వారి నిర్ణయం ప్రకారమే తాను నడుచుకుంటానని వివరించారు. 24 ఏళ్ల వయసులో ఎంఏ ఫైనల్ ఇయర్ చదివేటప్పుడే తాను ఎన్నికల్లో పోటీ చేస్తా నంటే మా తండ్రి వద్దన్నాడని, అప్పుడు కూడా నా స్నేహితులతో అందరితో సమావేశమై చర్చించి

మిగతా 5 లో

# క్విట్ జగన్ - సేవ్ ఏపి



5 లో

● చిన్నాన్నను చంపిన నిందితున్ని ఎంపీగా నిలబెట్టి ఓట్లేయమంటావా? ● కులం, మతం, ప్రాంతం చూసి ప్రజలు మోసపోవద్దు ● టిడిపి పాలనలో రాష్ట్రం స్వర్ణయుగం వైపు పయనం ● టిడిపి అభ్యర్థులకు ఘనవిజయం కట్టబెట్టండి ● ప్రొద్దుటూరు ప్రజాగళం సభలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు

### రాష్ట్రంలో అక్రమాలను అడ్డుకునేందుకే

# మళ్లీ రాజకీయాల్లోకి వచ్చా

**మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి.**



పీలేరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అవినీతి తాండవం ఆడుతుందని. ఎదురు ప్రశ్న వేసిన వారి అందరిపై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపారని ల్యాండ్ సాండ్ మైన్స్ వైన్స్ లతో కోట్లాది రూపాయలు సంపాదించుకున్నారని రాష్ట్రం అప్పులు పాలు అయిందని వీటిని చూడలేకి నేను మళ్ల రాజకీయాలలో వచ్చానని ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి రాజంపేట సెగ్మెంట్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం కలికిరి క్రాస్ రోడ్డులో బిజెపి కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో నల్లారి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జనసేన అధ్య క్షుడు పవన్ కళ్యాణ్ కేంద్ర నాయకులు అమిత్ షా నడ్డా కలిసి నా శక్తి సామ ర్థ్యాలను గుర్తించి పార్టీ టికెట్ ఇచ్చారని ఏడు నియోజకవర్గాలలో శాసనసభ అభ్యర్థు లతో పాటు ఎంపీ అభ్యర్థిని గెలిపించుకునే బాధ్యత అందరిపై ఉందని ప్రస్తుతం ఈ ప్రభుత్వంపై 90 శాతం వ్యతిరేకత ఉందని గెలుపు ఖాయమని ఎన్ డి ఏ ముఖ్యమంత్రిగా మళ్లీ చంద్రబాబు వస్తారని ఆయన తెలిపారు. నేను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాజంపేట సెగ్మెంట్లో లోఅన్ని విధాల అభివృద్ధి చేశానని విభజన సమయంలో నా సలహాలు పాటించనందుకు ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశానని ఆయన తెలిపారు.

మిగతా 5 లో

## తాసీల్దార్ పై ఏసిబి దాడులు



కడప, మేజర్‌న్యూస్: కడప తాసీల్దార్ శివప్రసాద్‌పై శనివారం ఏసిబి దాడులు చేశారు. వివరాలు ఇలాఉన్నాయి.. ఫిబ్రవరి 5న జరిగిన బదిలీలో బాగంగా రేణిగుంట నుంచి తాసీల్దార్ శివ ప్రసాద్ కడపకు రావడం జరిగింది. ఈయన ద్వారక నగర్‌లోని ఒక అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్నారు. విజయవాడకు సంబంధించిన ఏసిబి అధికారులకు సమాచారం ఉన్నందున ఈ దాడులు నిర్వహించినట్లు తెలుస్తోంది. ఇటీవల ఈ తాసీల్దార్ రూ.59 లక్షలు ఎన్నికల ఖర్చులకోసం బ్యాంకు నుంచి వితుడ్రా చేయడంతో సమాచారం తెలుసుకున్న ఏసీబీ అధికారులు మాటువేసి ఈ దాడులు నిర్వహించినట్లు తెలుస్తొంది. రూ.59 లక్షలలో రూ. 36లక్షలు ఇంట్లోనే ఈ నగదు ఉండటంతో ఈయనపై నిఘా ఉంచిన అధికారులు ఉన్నపలంగా దాడులు నిర్వహించారు. అలాగే కడప, బెంగుళూరు, తిరుపతిలలో ఆయన సమీప బందువుల ఇళ్లల్లో కూడా సోదాలు కొనసాగుతున్నాయని సమాచారం. ఈయన రేణిగుంట తాసీల్దార్ గా ఉన్నకాలంలో అక్కడినుంచి గతంలో చేసిన పనులకు సంబంధించిన మొత్తం అయి ఉండచ్చనికూడా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ సోదాలు ఎంతవరకు జరుగుతాయో వేచిసూడాల్సిఉంది.

# లంచం తీసుకుంటుండగా పట్టుబడ్డ విఆర్ఓ ఎల్లయ్య



కెవిపల్లి మేజర్‌న్యూస్: కె.వి పల్లి మండలం లో ఓ రైతు నుంచి విఆర్ఓ లంచం తీసుకుంటుండగా కడప ఏసిబి డిఎస్పి గిరిధర్ శనివారం మధ్యాహ్నం వలపన్ని పట్టుకున్నారు. కేవిపల్లి మండలం సొరకాయల పేట సచివాల యంలో వీఆర్వో గా పని చేస్తున్న ఎల్లయ్య గోరంట్ల పల్లి గ్రామం చెందిన రైతు బసిరెడ్డి వద్ద మ్యుటేషన్ కొరకు 9వేల రూపాయలు లంచం అడుగగా 5వేల రూపాయలకు ఒప్పందం కుదుర్చు కొని కడప ఏసీబీ డీఎస్పీని ఆశ్ర యించారు. వారి సూచనల మేరకు ఎల్లయ్యకు రైతు బసి రెడ్డి 5వేల రూపాయలు లంచం ఇస్తుండగా అధికారులు పట్టుకున్నారు. కేసు నమోదు చేసి రికార్డులను పరిశీలిస్తున్నారు. పూర్తి వివరాలను కడప ఏసీబీ డిఎస్పీ గిరిధర్ తెలపాల్సి ఉంది.

# నీటి కొరతను అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలి

## కమీషనర్ జిఎస్ఎస్ ప్రవీణ్ చంద్



కడప కార్పొరేషన్ మేజర్‌న్యూస్: వేసవి లో నగర ప్రజలకు నీటి కొరత లేకుండా చూడాలని కమీషనర్ జి ఎస్ ఎస్ ప్రవీణ్ చంద్ అన్నారు మధ్యాన్నం విజిట్ లో భాగంగా శనివారం కడప నగర ప్రజల కోసం మేలవరం డ్యామ్ నుండి రోజుకు 240 క్యూసెక్(58 మిలియన్ లీటర్స్ పర్ డే) నీటిని విడుదల చేసేందుకు ఇంజనీరింగ్ విభాగ అధికారులతో కలసి పరిశీలించారు ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఈ వేసవి కాలంలో నీటి కొరత గురించి ప్రజలకు నీటిని అందించే విధంగా చర్యలు తీసుకొనేందుకు సంబంధిత ఇంజనీరింగ్ విభాగ అధికారులతో కలసి ఉప్పరపల్లి కెనాల్ వద్దకు చేరుకుని నీటి ప్రవాహాన్ని పరిశీం చారు అనంతరం అక్కడ నుండి లింగంపల్లి వరకు వెళ్ళు నీటి మార్గం నందు ద్విచక్ర వాహనంపై రాళ్ల వంక, బచుంపల్లి, వాటర్ గండి ప్రాంతాలను పరిశీలించారు.రాళ్ల వంక వద్ద బండ్ ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులను ఆదేశించారు.నీరు లింగంపల్లెకు చేరుకోవటానికి కెనాల్స్ నందు ఉన్న మట్టిని జెసిబి, హిటాచి డోజర్ల ద్వారా దారి ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు మోటార్ల ద్వారా నీటి అపహరణ జరగకుండా చర్యలు తీసుకోవాలని, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ఇంజనీరింగ్ విభాగంలోని ఎలక్ట్రికల్ వర్కర్స్ ద్వారా నీటి ప్రవాహ ప్రాంతమంతా తనిఖీ చేస్తూ ఎక్కడా కూడా మోటార్స్ ద్వారా నీటిని అపహరించకుండా చర్యలు చేపట్టాలని అధికారులను చెప్పారు మైలవరం నుండి నీటి ప్రవాహ ప్రాంతమును డ్రోన్ కెమెరాల ద్వారా చిత్రీకరించవలసిందిగా అధికారులను ఆదేశించారు.గండి నుండి లింగంపల్లి వరకు నీటి ప్రవాహం కొరకు ట్రెంచ్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.నాలుగు రోజులలో నీరు లింగంపల్లి చేసుకొనేందుకు గండి వాటర్ వర్క్స్ నుండి లింగంపల్లి వరకు షీట్స్ ఏర్పాటు చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులకు చెప్పారు.కడప నగర ప్రజలకు నీరు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేస్తూ వారికి ఇచ్చిన విధులను తప్పనిసరిగా పాటించాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులకు సూచనలను ఇచ్చారు.

# 30 కుటుంబాలు వైసీపీలో చేరిక



యర్రగుంట్ల మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పోట్లదుర్తి గ్రామంలో పడగపాటి వెంకట శివారెడ్డితో పాటు శనివారం 30 కుటుంబాలు కడప వైఎస్ ఆర్సిపి పార్లమెంటు అభ్యర్థి వైయస్ అవినాష్ రెడ్డి, జమ్మలమడుగు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మూలే సుధీర్ రెడ్డి, యర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరాయి. అనంతరం అవినాష్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే చేరాలంటే మళ్ళీ వైఎస్ ఆర్సిపి ప్రభుత్వమే రావాలని, దానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో మొదటి స్థానంలో నిలిచిన వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలని, ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్ఆర్సిపి అభ్యర్థులైన మమ్ములను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకుల ఇంటింటి ప్రచారం



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక రాజీవ్ నగర్ కాలనీ లో శనివారం మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, వైసీపీ నాయకులు సతీష్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వర ప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి వైకాపా ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన పథకాలు వాటి వల్ల ప్రజలకు జరిగిన మంచి ని వివరిస్తూ వైఎస్ఆర్సీపీ కి ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ హాఫీజుల్లా, సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, జేసిఎస్ కన్వీనర్లు పార్నపల్లి కిషోర్, చంద్రమౌళి, డేనియల్ బాబు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పింఛన్ల పంపిణీలో ఎన్నికల నిబంధనలు

## ఎంపీడీవో కృష్ణమూర్తి



తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్: తంబళ్లపల్లె మండలం లోని వృద్ధాప్య, వితంతు, వికలాంగ, ఒంటరి మహిళల పింఛన్లు పంపిణీలో కార్యదర్శులు ఎన్నికల నియమ నిబంధనలు కచ్చితంగా పాటించి తీరాలని ఎంపీడీవో కృష్ణ మూర్తి హెచ్చరించారు. శనివారం ఆయన కార్యదర్శులతో జరిగిన సమీక్షలో మాట్లాడుతూ పింఛన్ల పంపిణీ సొమ్ము కార్యదర్శిల ద్వారా వాలంటీర్లకు చేర్చి పంపిణీ సమయంలో ఎలాంటి ఫోటోలు, వీడియోలు తీయరాదన్నారు. అదే విధంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకుల జోక్యం ఉండరాదని సూచించారు. ఎక్కడైనా ఎన్నికల నియమ నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదే విధంగా సచివాలయాల పరిధిలోని పంచాయతీల గ్రామాలలో వేసవికాలం దృశ్య తాగునీటి సమస్యలపై స్పందించాలన్నారు. గ్రామాలలో తాగునీటి సమస్యను గుర్తించిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని యుద్ధ ప్రాతిపదికన పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. గ్రామాలలో సత్వర తాగునీటి పరిష్కారానికి సమస్య తీవ్రతను బట్టి వాటర్ ట్యాంకులు ఏర్పాటుకు కార్యదర్శులు సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ సమీక్షలో ఈ ఓ ఆర్ డి దిలీప్ కుమార్ నాయక్, ఏఈలు హరినాథ్, అశోక్, జూనియర్ అసిస్టెంట్ వివేకానంద, కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు నరసింహులు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి కృషితో

# మైదుకూరుకు చేరిన "ములపాకు పథక" నీరు



మైదుకూరు మేజర్‌న్యూస్: మైదుకూరుకు చేరిన "ములపాకు పథక" నీరు ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి కృషితో మైదుకూరు నీటి ఎద్దడి తీరుబోతోంది.. మైదుకూరు పట్టణంలో నీటి ఎద్దడి అధికమవుతోంది.. పెన్నానదిపై నిర్మించిన ములపాకు తాగునీటి పథకం నుండి నీటిసరఫరా కొన్నేళ్లుగా నిలిచిపోయింది. మైదుకూరు నీటి ఎద్దడితో అలమటిస్తోంది అంటే ములపాకు తాగునీటి పథకం అటకెక్కడమే.. ములపాకు నీటి పథక నీరు మైదుకూరుకు చేర్చడం వల్ల నీటిఎద్దడిని కొద్దిపాటిగా నివారించవచ్చుననే ఆలోచన మైదుకూరు పురపాలిక చైర్మన్ మాచనూరు చంద్రకు తట్టింది.. అటకెక్కిన ఈపథకం మళ్లీ పునరుద్ధరించబడాలంటే ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి వల్ల సాధ్యమవుతుందని చైర్మన్ భావించారు.. మైదుకూరులో నీటి ఎద్దడి గురించి.. ములపాక నీటి పథకం గురించి ఈనెల 25న ఎంపీ అవినాష్‌రెడ్డికి చైర్మన్ చంద్ర తీసుకెళ్లి.. పరిష్కారం చేయాలని కోరారు.. మైదుకూరు పట్టణ ప్రజల నీటి ఎద్దడి నివారణ చర్యలో భాగంగా చైర్మన్ మాచనూరు చంద్ర విన్నపం మేరకు ములపాకు నీటిపథకంకు తక్షణ నిధులు సమకూర్చడమే కాకుండా.. ఆశాఖాధికారులను ఎంపీ అవినాష్‌రెడ్డి ఆదేశించారు.. ఎంపీ ఆదేశాల మేరకు ములపాకు నీటి పథకం లో నీటి సరఫరా మళ్లీ ఆరంభ మైంది. శనివారం చైర్మన్ మాచనూరు చంద్ర ములపాకు నీటి పథకం ద్వారా మైదుకూరు నీటిని అందించే పనులను పర్యవేక్షించారు.. దగ్గరుండి నీటి సరఫరా జరిగేలా చూశారు.. పెన్నానది నుండి నీరు ఎట్టకేలకు మైదుకూరుకు ములపాకు తాగునీటి పథకం ద్వారా సరఫరా జరుగుతోంది.. ఎంపీ అవినాష్‌రెడ్డి కృషివల్లే అటకెక్కిన ములపాకు పథకం పనిచేయడం ఆరంభమైందని.. మైదుకూరు పట్టణ ప్రజల తాగునీటి ఎద్దడి నివారణ జరుగబోతోందని పురపాలిక చైర్మన్ మాచనూరు చంద్ర అభిప్రాయం వ్యక్తం చేశారు.

# సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్ళీ జగనన్నను సిఎం చేసుకుందాం..

## ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు



రైల్వే కోడూరు మేజర్‌న్యూస్: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జరగబోవు ఎన్నికల్లో మళ్లీ జగనన్నను సీఎంగా గెలుపించుకుందామని ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం ఎన్నికల ప్రచారం ప్రారంభించడానికి ముందుగా సీనియర్ నాయకులు కొల్లం గంగి రెడ్డి తో కలిసి పట్టణంలోని ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఎమ్మెల్యే గా తనను, ఎంపీ గా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని మరోసారి సిఎం గా జగనన్నను చూసు కుందామని ప్రజలకు తెలియజేసారు .అనంతరం ప్రధాన రహదారిపై స్థానిక ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పట్టారు . ఈ సందర్భంగా అయన మాట్లా డుతూ గత టీడీపీ పాలనకు, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ పాలనకు మధ్య వ్యత్యా సాన్ని ఆయన ప్రజలకు వివరిస్తూ మరోసారి వైఎస్సార్‌సీపీ పట్టం కట్టాలని కోరినారు . ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, సుకుమార్ రెడ్డి, తోట శివ సాయి, సుధాకర్ రాజు, రాజారెడ్డి, రమణారెడ్డి, నాగరాజా, కరిముల్లా, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## బైకు అదుపు తప్పి చిన్నారికి తీవ్ర గాయాలు



మదనపల్లి మేజర్‌న్యూస్:కుక్క అడ్డు రావడంతో బైకు అదుపుతప్పి పడి ఓ చిన్నారి తీవ్రంగా గాయ పడింది. పోలీ సుల వివరాల ప్రకారం.. మదనపల్లి మండలం, బోడుమల్లి దిన్నెలో కాపురం ఉంటున్న దంపతులు ప్రసాద్, ఉమ కూతురు లాస్య(6) నిమ్మనపల్లి మండలం, గారబురుజు లోని తాత రామ కృష్ణ (60) ఇంటికి 2 రోజుల క్రితం వెళ్లింది. తాతతో కలిసి బైకులో శని వారం వస్తుం డగా, దారిలోని అక్కగార్ల చెరువుపై కుక్క అడొచ్చి బైకుపై నుంచి లాస్య కిందపడగా గాయా లయ్యాయి. ఉపాధిత్రాలని వెంటనే కుటుంబ సభ్యులు మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్య చికిత్సలు అందించడంతో, ప్రాణాపాయం తప్పి కోలు కుంటోంది.

## మదనపల్లెలో ఆరోగ్యశ్రీ ఆసుపత్రుల తనిఖీ..

### సేవలపై ఆరతీసిన ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ లోకవర్ధన్...



మదనపల్లి మేజర్‌న్యూస్ :మదనపల్లె పట్టణం లోని ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆస్పత్రి బాలాజీ హాస్పిటల్ , ఆనందబాబు హాస్పిటల్ లను అన్నమయ్య జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ లోకవర్ధన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ లో భాగంగా ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ పథకం పరిధిలో శస్త్ర చికిత్సలు మరియు కాన్పులు ఐన లబ్ధిదారులను కలిసి వారికి అందుచున్న సేవలపై వారిని అడిగి తెలుసుకున్నారు. ఓ.పి. మరియు ఐ.పి.వివరాలను ఆరోగ్య మిత్రలను మరియు కార్యనిర్వహణాధికారి న8 అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఓ.టి,రిసెప్షన్,వెయిటింగ్ హాల్ లను పరిశీలించారు. ఈకార్యక్రమంలో వైద్యులు డాక్టర్ వెంకటేస్వర్ రెడ్డి, ఆనంద బాబు ,హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ,ఆరోగ్య మిత్ర రామతులసి,సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు

## కర్ణాటక మద్యం, నాటు సారా తరలిస్తున్న ఏడుగురు అరెస్ట్



మదనపల్లి మేజర్‌న్యూస్: కర్ణాటక మద్యం నాటు సారా తరలిస్తున్న ఏడు గురిని మదనపల్లి ఎసిబి పోలీసులు బి.కొత్తకోటలో ఇద్దరినీ, కురబలకోట మండలంలోని ముదివేడు వద్ద ఒకరు, మదనపల్లి సిటిఎం దగ్గర ముగ్గురు, నారమాకుల తండాలు ఒకరిని అరెస్టు చేసి రెండు బైకులు, ఒక ఆటో, సుమారు 50 వేల రూపాయల విలువ చేసే కర్ణాటక మద్యం నాటుసారాను ఎస్ఈబి పోలీసులు సీజ్ చేసి ఏడుగురిని అరెస్టు చేశారు. మదనపల్లి సెబ్ సీఐ రమేష్ రెడ్డి కథనం మేరకు.. బి కొత్తకోట మండలం బాలసానిపల్లికి చెందిన ఎం బాబు (49) కర్ణాటక రాష్ట్రం రాయలపాడు నుంచీ 261 కర్ణాటక మద్యం ప్యాకెట్లు తీసుకువచ్చి ఇంటి పెరట్లో దాసి స్థానికులకు వికరిస్తుండగా స్వాధీనం చేసుకుని నిందితుని అరెస్టు చేశామన్నారు. అలాగే కర్ణాటకలోని రాయల్పాడు మండల గడ్డకు చెందిన సుబ్రహ్మణ్యం(30), మదనపల్లి సిటిఎం పంచాయతీ రేగంటి వారి పల్లి కు చెందిన సిహెచ్ రమేష్ (33), సిటిఎం కు చెందిన షికారి చందు (23)లు 32 కర్ణాటక మద్యం ప్యాకెట్లను ఆటోలో తీసుకుని కర్ణాటక నుంచి మదనపల్లి సిటిఎం కు వస్తూ ఎస్కార్ట్ బైకులో ఒకరు ఆటోలో ఇద్దరు పట్టుబడ్డట్లు చెప్పారు. వారి వద్ద మద్యం, ఆటో, బైకును సీజ్ చేసి కేసు నమోదు అనంతరం అరెస్టు చేశామని తెలిపారు. ముది వేడుక చెందిన ఏ. బాబు(25) నాటు సారా 20 లీటర్లు బైకులో తీసుకుని ముద్దు వేడి సమీపంలో వస్తుండగా డిటిఎఫ్ పోలీసులు నిందితున్ని పట్టుకొని అరెస్టు చేసి బైకు సీజ్ చేసినట్లు తెలిపారు. మరో కేసులో మదనపల్లి నార్మకుల తండాకు చెందిన సుజాత దగ్గర 10 లీటర్ల నాటు సారా సీ చేసి అరెస్టు చేశామని సీఐ తెలిపారు.

## 15 బీర్ బాటిల్స్ పట్టివేత

### సర్కిల్ ఇన్స్పెక్టర్ చిరంజీవి




కలసపాడు మేజర్‌న్యూస్ : కలసపాడు మండలంలోని కలసపాడు నుంచి గిద్దలూరు రోడ్డులో 15 బీర్ బాటిల్ తీసుకొని వెళుతున్న ఒక వ్యక్తిని రహస్య సమాచార మేరకు పట్టుకొని కేసు నమోదు చేశామని పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ చిరంజీవి తెలిపారు ఈ దాడిలో కానిస్టేబుళ్లు రవితేజ సురేష్ తది తరులు పాల్గొన్నారు.

## నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని కలిసిన ఎస్.ఎం.ఫర్వీన్ తాజ్



మదనపల్లె, మేజర్‌న్యూస్: రాజంపేట పార్లమెంట్ బిజెపి, జనసేన, తెలుగు దేశం పార్టీల ఉమ్మడి ఎంపీ అభ్యర్థి,ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి శనివారం రోడ్డు మార్గాన మదనపల్లి నియోజక వర్గం చీకిలబైలు నుండి ర్యాలీగా పీలేరుకు చేరుకున్నారు.ఇందులో భాగంగా మూడు పార్టీల నాయకులు ఆయనకు అపూర్వ స్వాగతం పలికారు. అదే విధంగా తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.ఎం.ఫర్వీన్ తాజ్ పీలేరులో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలు వాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్.ఎం.ఫర్వీన్ తాజ్ మాట్లా డుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి అద్భుతమైన పాలన అందించి,రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించారన్నారు. రాజకీయ మేధావిగా గుర్తింపు తెచ్చుకున్న కిరణ్ కుమార్ రెడ్డిని రాజంపేట పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా ఉమ్మడి పార్టీలు నిర్ణయించడం హర్షణీమన్నారు. ఆయన ఎంపీగా అఖండమైన మెజారిటీతో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు.ఆమెతో పాటు మదనపల్లి,పుంగనూరు ఎమ్మెల్యే అభ్యర్థులు షాజహాన్ బాషా,చల్లా రామచంద్రారెడ్డి (చల్లా బాబు),సూర్య ప్రకాష్,జంగాల శివరాం రాయల్ తదితరులు కిరణ్ కుమార్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## చంద్రబాబును కలిసిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, రితీష్ రెడ్డి, ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోశన్న .



బద్వేల్, మేజర్‌న్యూస్ :తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను ప్రజాగలం కార్యక్రమానికి ప్రొద్దుటూరు పట్టణానికి వచ్చిన సందర్భంగా బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ వారి తన యుడు బద్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ యువ నాయకుడు రితీష్ రెడ్డి, బద్వేల్ నియోజకవర్గం బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జరోశన్న శనివారం కలిసి పలు అంశాలపైచర్చించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో కొనసాగుతున్న పార్టీ కార్యక్రమాలపై రితీష్ ,చంద్రబాబు నాయుడుకు వివరిం చినట్లు సమాచారం. సార్వత్రిక ఎన్నికల గడువు సమీపిస్తున్న నేపథ్యంలో మరింత ఉధృతంగా ప్రజల మధ్యకు వెళ్లాలని చంద్రబాబు నాయుడు రితీష్ కు రోశన్నకు సూచించినట్లు ఆ పార్టీ వర్గాల ద్వారా తెలుస్తుంది. బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ, సూపర్ సిక్స్ ఆరు గ్యారెంటీలు అమలు ద్వారా చేకూరులబ్ధిని ప్రజలకు వివరించాలని చంద్రబాబు సూచించినట్లు సమాచారం. నియోజవర్గ ప్రజల్లో పార్టీ పట్ల సానుకూలత ఉందని ఈ అవకాశాన్ని అనుకూలంగా మలుచుకోవడం ద్వారా నియోజకవర్గంలో బిజెపి ఉమ్మడి అభ్యర్థిబొజ్జ రోశన్న గెలుపుకు మార్గం సుగుమం చేసుకోవచ్చునని అలాగే పలు సూచనలు సలహాలు రితీష్ కు చంద్రబాబు సూచించినట్లు తెలిసింది.

## మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి ఘన స్వాగతం



వాల్మీకిపురం, మేజర్‌న్యూస్: వాల్మీకిపురం మండలం చింతపర్తి గ్రామం లో టీడీపీ, జనసేన మరియు బీజేపీ నాయకుల సమక్షంలో మాజీ ముఖ్య మంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కి ఘనంగా స్వాగతం పలికారు. పార్టీ కార్యకర్తలు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి రాజంపేట ఎంపీ కి పోటీ చేస్తున్నం దున తమ మద్దతుగా గజమాల మరియు హారతి తో ఘన స్వాగతం పలికారు. సుమారు 150 కి పైగా వాహనాలు తన వెంట కలికిరి వరకు వెళ్లి మద్దతు తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహితా శేషాద్రి, పెట్రోల్ బంక్ జమీర్, ద్వారకనాథ్ రెడ్డి, లంకిపల్లి మధు నాయుడు, కొండక్కగారి నరసింహ రెడ్డి, మంచూరు సర్పంచ్ సురేష్, మద్దెల గిరిబాబు, జెకె నాయుడు, కువైట్ ఆది, రామ్మోహన్, సూర్య ప్రకాష్, చంద్ర బాబు నాయుడు, గురు ప్రసాద్, జమ్మలపల్లి ఆది, మహేష్, జనసేన నవీన్, ప్రభు, లక్ష్మీనారాయణ, రామాం జులు, ఆర్ట్స్ చిరంజీవి, కె.వి.రెడ్డి, పెయింటర్ మోహన్, గురు, గిరి చికెన్, సబితా, భాస్కర్ రెడ్డి, బాలాజి, జాహ్నవి, చెన్న కేశవ, చంద్ర రెడ్డి, ఫ్యాన్సీ స్టోర్ ఆది, శంకర్ రెడ్డి, కంభం నిరంజన్ రెడ్డి, టెంపర్ వంశీ మరియు పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, జనసేన, బీజేపీ కార్యకర్తలు హాజరయ్యారు.

## వైఎస్ఆర్సిపి జిల్లా జనరల్ సెక్రెటరీగా తోటం శెట్టి హరి కృష్ణ



పులివెందుల మేజర్ న్యూస్: వైఎస్ఆర్సిపి జిల్లా జనరల్ సెక్రెటరీ గా పులి వెందుల పట్టణానికి చెందిన బలిజ సంఘం ఉపాధ్యక్షుడు తోటంశెట్టి హరి కృష్ణ రాయల్ ను నియమించారు. శనివారం వైయస్ మనోహర్ రెడ్డి స్వగృహ నందు నియమాక పత్రాన్ని మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్సీ సతీష్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ , స్టేట్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్పలు పురపాలక వైస్ చైర్మన్ హఫీజ్ అందించారు. ఈ సందర్భంగా హరి మాట్లాడుతూ పార్టీ అధిష్టానం నామీద నమ్మకం తో నాకు అప్పగించిన బాధ్యతలు నిక్కచ్చిగా నిర్వర్తిస్తానని నాకు ఈ పదవి బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కి, కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడీ కి, వైయస్ భాస్కర్ రెడ్డి కి,వైయస్ మనోహర్ రెడ్డికి, వైయస్ మదనమోహన్ రెడ్డికి, వైయస్ అభిషేక్ రెడ్డి కి, దేవ రెడ్డి శివ శంకర్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. అలాగే జిల్లా మైనార్టీ జనరల్ సెక్రటరీగా పులివెందుల పట్టనానికి చెందిన ఎస్ మహమ్మద్ భాష ను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కిషోర్ ఖాదర్, డేనియల్ బాబు , వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు ఉన్నారు.

## పోలీసు బలగాలు కవాతు



లక్కిరెడ్డిపల్లె, మేజర్‌న్యూస్: రాబోవు సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా అన్నమయ్య జిల్లా ఎస్పీ కృష్ణా రావు, ఆదే శాల మేరకు రాయచోటి డిఎస్పీ మహబూబ్ బాషా పర్య వేక్షణ లో శనివారం లక్కిరెడ్డిపల్లి మండలం లోని సమస్యా త్మక గ్రామాలైన పాలెం గొల్లపల్లి, రెడ్డివారిపల్లి, చింత కుంట వాండ్లపల్లి మరియు లక్కిరెడ్డిపల్లి గ్రామా లలో సిఆర్పిఎఫ్ బలగాలు కమాండెంట్ విక్రం మరియు 60 మంది కేంద్ర బలగాలు, లక్కిరెడ్డిపల్లి సిఐ జీవన్ గంగానాథ్ బాబు లక్కిరెడ్డిపల్లి ఎస్ఐ విష్ణువర్ధన్ మరియు లక్కిరెడ్డిపల్లి సిబ్బంది చే కవాతు నిర్వ హించారు.

# వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడం అభినందనీయం

### మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జి.ఎన్. భాస్కర్ రెడ్డి



చెన్నూరు, మేజర్‌న్యూస్ : మండు వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు మంచినీటి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనియమని మానవత స్వచ్ఛంద సేవ సంస్థ మండల శాఖ అధ్యక్షులు జి.ఎన్.భాస్కర్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ సమీపంలోని జీ వై కాంప్లెక్స్ లో కాంప్లెక్స్ నిర్వాహకులు జీ.వై అన్వేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శుద్ధి మంచి నీటి జల కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ఉచితంగా ప్రజలకు శుద్ధిచేసిన మంచి నీటిని అందించడం ఎంతో శుభపరిణామమని. ఈ మంచి కార్యానికి శ్రీకారం చుట్టిన జీవై కాంప్లెక్స్ నిర్వాహకులు జీ.వై అన్వేష్ రెడ్డినీ ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ దుకాణదారులు, ప్రజలు పాల్గొన్నారు.

# చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ నేతలు



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సమక్షంలో వైసీపీకి చెందిన పలువురు సర్పంచులు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, కీలక నేతలు టీడీపీ పార్టీలో చేరారు. ప్రొద్దుటూరుకు శుక్రవారం ప్రజాగళం సభకు చంద్రబాబు రాగా హెలీప్యాడ్ వద్ద టీడీపీలో చేరారు. సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు, కొత్తపల్లె సర్పంచ్ కోనేరెడ్డి శివచంద్రారెడ్డి, మునిసిపల్ కౌన్సిలర్లు వైయస్ మహమ్మద్ గౌస్, వంగనూరు మురళీధర్ రెడ్డి, అమృతానగర్ ఎంపీటీసీ సౌభాగ్యమ్మ, ప్రొద్దుటూరు వైసీపీ అధ్యక్షుడు కామిశెట్టి సుబ్రమణ్యం, టంగుటూరు మాజీ సర్పంచ్ బాషా, తప్పెట ఓబాయపల్లికి చెందిన లింగారెడ్డి రాజారెడ్డి, లింగారెడ్డి నాగేశ్వర్ రెడ్డి, శెట్టిపల్లె నారాయణరెడ్డి, నక్కల దిన్నెకు చెందిన శెట్టి పల్లె నాగేశ్వర్ రెడ్డి, శెట్టిపల్లె సిద్ధారెడ్డి, పెద్ద గులువలూరుకు చెందిన పాలగిరి వేమారెడ్డి, రావులపల్లికి చెందిన గంగవరం ఆదినారాయణ రెడ్డి, తదితరులు పార్టీలో చేరారు.

# వివాహానికి మంగళసూత్రం పంపిణీ



సిద్ధవటం, మేజర్‌న్యూస్ : సిద్ధవటం మండలం డేగన వారి పల్లి యాకులూరి వెంకటరమణ, శ్రీనివాసుల కుటుంబ సభ్యులకు మంగళసూత్రం రాజంపేట తెలుగుదేశం పార్లమెంట్ కార్యదర్శి నాగ మునిరెడ్డి సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారా లోకేష్ స్ఫూర్తితో ఉచితంగా పేద బలహీన వర్గాలకు సహాయ కార్యక్రమాలు చేస్తున్నామని, రాబోయే శాసనసభ ఎలక్షన్ లో ఎన్డీఏ కూటమి విజయం సాధిస్తుందని, రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలుస్తుందని పేద బలహీన వర్గాలు అందరూ కూడా మా వైపే ఉన్నారని ఆయన అన్నారు.

# జనసేన కేడర్లో నిర్లక్ష్యం ఎందుకో! అభ్యర్థి గెలుపు ఇష్టం లేదా!

చిట్వేలి, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం కోడూరు చిట్వేలి మండలాలలో జనసేన నాయకులలో పార్టీ విస్తరణ అధినాయకుని ఆదేశాలు పాటించడంలో పూర్తిగా విఫలమయ్యారని చెప్పవచ్చు. ఉన్నత ఆశయాల కోసం రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని తన హోదాను పూర్తిగా తగ్గించుకుని ఉమ్మడి కూటమి ఏర్పాటులో కీలకపాత్ర పోషించి రాష్ట్ర రాజకీయాలలో సంచలనంగా మారిన పవన్ కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలు అత్యద్భుతంగా ఉన్నాయి. అధ్యక్షుడు ఆదేశించిన వాటిని కార్యకర్తలు నాయకులు పాటించాలి కానీ ప్రస్తుతం రాయలసీమలోనే కోడూరు నియోజకవర్గంలో జనసేన అభిమానులు పవన్ కళ్యాణ్ సైనికులు ఎక్కువగా ఉండడంతో కచ్చితంగా కోడూరులో జనసేన పార్టీ పోటీ చేస్తుందని పవన్ కళ్యాణ్ పట్టుబట్టి మరి ఉన్నత విద్యావంతుడు చురుకైన వ్యక్తి ప్రజలకు సేవ చేయాలి అని తపన ఉన్నవాడిని ఎంపిక చేసి కోడూరు నియోజకవర్గానికి పంపిస్తే కోడూరు నియోజకవర్గంలో ఉన్న కొన్ని మండలాల జనసేన నాయకులు అతనికి ఇచ్చిన గౌరవం సహకారం ఏ విధంగా ఉంటుందో ప్రజలకు తెలియనిది కాదు పార్టీ లేకపోతే తమకు పదవులు ఉండవని పార్టీని పదవులను అంటిపెట్టుకుని ఉండడం వల్లేతమకు పేరు వచ్చింది అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి అలాంటప్పుడు పార్టీని వ్యతిరేకించవలసినటువంటి అవసరం లేదు ఎందుకంటే పార్టీ వల్ల వారికి పేరు వచ్చింది గాని వారి వల్ల పార్టీకి పేరు వచ్చినట్లు లేదని జనసేన కార్యకర్తలు చర్చించుకుంటున్నారు తమ పార్టీకి టికెట్ కేటాయించడంపై సంతోషం వ్యక్తం చేయవలసిన కొంతమంది జనసేన నాయకులు తెలుగుదేశం పార్టీకి టికెట్ కేటాయించాలి అని ఆలోచన చేయడం ఇచ్చి ఉండి ఉంటే పోటీ రసవత్తరంగా ఉండు అని అనుకుంటున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు ప్రతి నియోజకవర్గంలో జనసేన కేడర్ తమ నియోజకవర్గంలో జనసేన కేటాయించాలని డిమాండ్ చేస్తారు అధ్యక్షులతో గొడవలకు దిగుతారు కానీ దురదృష్టం కోడూరు జనసేన కేడర్‌లో కొంతమంది నాయకులు పార్టీ అధ్యక్షుడు నిర్ణయాన్ని గౌరవించే స్థాయిలో లేరని విమర్శలు ఉన్నాయి తెలుగుదేశం పార్టీలో రాష్ట్రస్థాయిలో సీనియర్ నాయకులుగా ఉన్న కొంతమంది వ్యక్తులు తమ పార్టీ అభిమానులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ కచ్చితంగా ఉమ్మడి అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని ఉద్బోధిస్తూ ఉంటే జనసేన లో ఉన్నటువంటి నాయకులు మరి ఇంకేమైనా ఆశిస్తున్నారా అని ప్రజలు చర్చించుకుంటున్నారు ఏది ఏమైనప్పటికీ పవన్ కళ్యాణ్ ఆశయాలను సిద్ధాంతాలను జనసేన పార్టీ విస్తరణకు ప్రతి కార్యకర్త కంకణం కట్టుకొని పనిచేయాలి అలాకాకుండా పార్టీ నిర్ణయాలు గౌరవించలేని వారు పార్టీకే పెను ప్రమాదం అని నిజమైన జనసేన కార్యకర్తలు అభిమానులు ఆక్రోషం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# పసుపుమయమైన కదిరినాధుని కోట

### జయచంద్రారెడ్డి కోసం పోటెత్తిన జనాభిమానం



ములకలచెరువు, మేజర్‌న్యూస్: ములకలచెరువు మండలంలోని కదిరినాధునికోటలో టీడీపీ అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి సొంత గ్రామం కావడంతో అయన రాకతో అశేష జన వాహినితో గ్రామ వీధులు పసుపు మయంగా మారాయి. గ్రామంలో ఎన్నడూ లేని విధంగా మహిళలు, గ్రామస్తులు, నాయకులు, కార్యకర్తలు రెట్టింపు ఉత్సాహంతో జయచంద్రారెడ్డి కి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జయ చంద్రారెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి నినాదాలతో మారుమ్రోగింది. ఈ సందర్భంగా గ్రామవీధుల్లో జయచంద్రారెడ్డి ప్రజలతో ఆత్మీయంగా పలకరిస్తూ మీ ఉరి బిడ్డగా మీ ముందుకు వచ్చా ఆశీర్వదించండి. ఒక్కసారి నన్ను ఆదరించి గెలిపిస్తే ప్రశాంత వాతావరణంతో పాటు అభివృద్ధి ఏంటో రుచి చూపిస్తానని అభ్యర్థించారు. ఇంటింటా ప్రచారంలో ప్రజలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం తో పాటు ముఖ్యంగా మహిళలు కర్పూర హారతులతో స్వాగతించి మా మద్దతు మీకేనని ఖరాఖండిగా చెప్పడంతో జయచంద్రారెడ్డి వారికి అభివాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణపల్లిలో గ్రామదర్శిని

### సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చిరంజీవి



కలసపాడు మేజర్‌న్యూస్ :కలసపాడు మండలం లో బ్రాహ్మణ పల్లెలో శనివారం సాయంత్రం పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ చిరంజీవి గ్రామదర్శిని కార్యక్రమం నిర్వహించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో అందరు కలిసిమెలిసి ఉండాలని ఎవరి ఓటును వారు వినియోగించుకోవాలని ప్రలోభాలకు మధ్యము డబ్బులకు లొంగకుండా నిర్భయంగా ఓటు వేసుకోవాలని ఎవరైనా ఘర్షణలకు పాల్పడితే బైండవు కేసులు నమోదు చేస్తామని అనంతరం బ్రాహ్మణ పల్లెలోని పోలింగ్ బూత్‌ను పరిశీలించారు ఎస్సీ కాలనీలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నాగార్జున కానిస్టేబుల్ రాజకుమార్ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో వైసీపీకి కమ్మల సత్తా ఏమిటో చూపిస్తాం

### షాజహాన్ బాషాను అఖండ మెజారిటీతో గెలిపించుకుంటాం

### టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్



మదనపల్లె,మేజర్ న్యూస్ : కమ్మ సామజిక వర్గం అందరిని అక్కున చేర్చుకుని కలుపుకుపోతుందని కమ్మ సామాజిక వర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కుండబద్దలు కొట్టారు. టిడిపి వెంటే కమ్మ సామాజిక వర్గం ఉంటుందని స్పష్టం చేశారు. శనివారం స్థానిక టిడిపి,జనసేన,బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా నివాసం వద్ద నియోజకవర్గంలోని కమ్మ సామజిక వర్గం నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. మాజీ టౌన్ బ్యాంకు చైర్మన్ నాదెళ్ల విద్యా సాగర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాజంపేట పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ టిడిపితో కమ్మ సామాజిక వర్గం లేదన్న ఆరోపణలను ఖండించారు. ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా గెలుపుకు కమ్మ సామాజిక వర్గం యావత్తు శాయశక్తులా కృషి చేస్తుందని ప్రకటించారు. వైసీపీపై ఉన్న కక్ష,కోపం కమ్మ సామాజిక వర్గాన్ని ఏకతాటిపైకి తీసుకువచ్చి విమర్శలను పటాపంచలు చేసిందని ప్రకటించారు. కుల మత రాజకీయాలకు అతీతంగా పార్టీ ఆదేశాల మేరకే తాము అంతా పనిచేస్తామని షాజహాన్ బాషాకు జైకొట్టారు. కమ్మ సామజిక వర్గం కష్టపడిపైకి వచ్చిందని అలాంటి సామాజిక వర్గాన్ని ముఖ్యమంత్రి టార్గెట్ చేసి అనేక ఇబ్బందులకు గురి చేశారని విమర్శించారు. ఇందులో అనేకమంది అధికారులు నాయకులు సమస్యలకు లోనయ్యారని కష్టాలు వేధించాయన్నారు. వైఎస్సార్సీపీ మేనిఫెస్టోలో చెప్పినవన్నీ అమలు చేశామన్న వ్యాఖ్యలు పచ్చి అబద్ధాలని వాటిని నేడు విశ్వసించే పరిస్థితి లేదని పేర్కొన్నారు. మూతపడ్డ విజయ డైరీని ప్రభుత్వం తిరిగి ప్రారంభించకుండా అమూల్ కు కోట్ల రూపాయల విజయడైరీ ఆస్తులను ధారాదత్తం చేయడాన్ని తప్పుపట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి ఇప్పటివరకు మైనార్టీలను గుర్తించి అన్నివిధాల అభివృద్ధి చేసింది, కుటుంబ సభ్యులుగా వారిని ఆదరించింది ఒక్క తెలుగుదేశం పార్టీనేనని నొక్కి వక్కాణించారు. అయితే పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు స్పందించి పార్టీ కోసం సంవత్సరాలుగా జెండాలు మోసి జైలుకెళ్లి కేసులు ఎదుర్కొంటున్న సీనియర్ నాయకులతో చర్చలు జరిపి న్యాయం చేయాలని కోరారు. టిడిపి కమ్మ సామాజిక వర్గం నాయకులు మాట్లాడుతూ టిడిపి ఏవర్గానికి మతానికి కులానికి పరిమితం కాలేదని విడగొట్టి పాలించే సంస్కృతి ఇందులో లేదన్నారు. ఏపార్టీకి లేనివిధంగా తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలు అండగా ఉండారని టిడిపిని గెలిపించుకుంటామన్నారు. రైతుల త్యాగాలను అవహేళన చేసిన అధికార వైసీపీకి ఎన్నికల్లో మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. గత 15 ఏళ్లుగా అధికారానికి దూరంగా ఉన్న టిడిపి ఈ ఎన్నికల్లో షాజహాన్ భాషాతోపాటు చంద్రబాబును గెలిపించు కుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాటకొండ మధుబాబు,కంచర్ల మల్లికార్జున నాయుడు, శ్రీరామ రవికాంత్,బాబు నాయుడు,రాటకొండ రాజేష్, నాదెళ్ల విద్యాసాగర్, గంగారపు నవీన్ చౌదరి, శ్రీరామినేని సహదేవ నాయుడు, గంగారపు గౌతమ్ రెడ్డి,రవి ప్రకాష్ నాయుడు,మాకినేని చంద్రశేఖర్, రాటకొండ రాజేష్,నిరంజన్ (నాని) మరియు కమ్మ సామాజిక వర్గం నాయకులు పాల్గొన్నారు.

# క్విట్ జగన్ -సేవ్ ఏపీ

మొదటిపేజీ తరువాయి





ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: సేవ్ ఏపీ బాయ్ బాయ్ వైసిపి అనే నినాదంతో ప్రజలు ముందుకు రావాలని, అరాచక పాలన ను తరిమి కొట్టాలంటే ప్రతి ఒక్కరు కులమత ప్రాంత భేదాలను వదిలి టిడిపికి ఓటు ఓటు వేయాలని టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు సూచించారు. శనివారం ప్రొద్దుటూరు పట్టణంలో జరిగిన ప్రజా గళం యాత్రలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు ప్రజలను చూసి మండుటెండే భయపడుతోందని, ఎన్డీఏ గెలుపు ను ఎవరు ఆపలేరని, మొన్న జగన్ సభను విజయవంతం చేసేందుకు భారీగా ఖర్చు చేసి జనాలను పోగు చేశారని, సొంత జిల్లాలోనే పరిస్థితి ఇలా ఉంది అంటే వైసిపి రాబోయే ఎన్నికల్లో ఏమవుతుందో అర్థం చేసుకోవాలని ఆయన తెలియజేశారు. ఐదేళ్లలో రాయలసీమకు ఏమైనా చేశావా, రెండుసార్లు స్టీల్ ప్లాంట్ కు శంకుస్థాపన చేశావుగా ఏమైందని ఆయన సవాల్ విసిరారు. అదే నేనైతే ప్రారంభోత్సవం చేసేవాడినని, రాయలసీమలో తాగునీటి ప్రాజెక్టుల గురించి ఒక్క మాట మాట్లాడాని ముఖ్యమంత్రి కనీసం సొంత జిల్లాలో, సొంత నియోజకవర్గంలో ఏం చేశావో చెప్పే ధైర్యం నీకుందా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పులివెందుల ప్రజలు సైతం జగన్ ను నమ్మడం లేదు

జగన్ కు సీమ అంటే హింసా రాజకీయాలు, హత్యా రాజకీయాలు, పెత్తందారీ పోకడలు, సహజనవనరుల దోపిడీ, హత్యలు అని,అదే టీడీపీకి రాయలసీమ అంటే నీళ్లు, ప్రాజెక్టులు, పరిశ్రమలు, డ్రిప్ ఇరిగేషన్, యువతకు ఉద్యోగాలు, హార్టికల్చర్ హబ్ గా సీమను చేసి రైతును రాజు మార్చడమని, నిన్ను గెలిపించిన పులివెందుల ప్రజలు సైతం నిన్ను నమ్మమంటున్నారనీ, నాకు ప్రాణ సమానమైన టీడీపీ కార్యకర్తలను నేను మర్చిపోననీ, దశాబ్దాలుగా టీడీపీ జెండా మోస్తున్నారనీ, నందం సుబ్బయ్య వంటి వారిని చంపినా కార్యకర్తలు భయపడలేదనీ, టీడీపీ కార్యకర్తలంటే బానిసలు కాదనీ,మీ పోరాటానికి శిరసు వంచి పాదాభివందనం చేస్తున్నానని ,తొందరలోనే మీ రుణం తీర్చుకుంటానని చంద్రబాబు తెలిపారు.

## కటింగులు తప్ప కమిట్మెంట్ ఎక్కడ?

జగన్ రెడ్డి ఏదేదో చేస్తున్నామంటూ కేవలం కటింగులకు తప్ప కమిట్మెంట్ గా పనిచేయరని చంద్రబాబు ఎద్దేవా చేశారు. రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా , పేదలకు న్యాయం జరగడమే ఆశయంగా పవన్ కల్యాణ్ పనిచేస్తున్నారనీ ,జగన్ రెడ్డి ఎట్టి పరిస్థితుల్లో గెలవకూడదని, ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీల కూడదని పొత్తు పెట్టుకుంటున్నట్టు ఆయన చెప్పారు. పవన్ కల్యాణ్ ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని, రాష్ట్రంపై 12 లక్షల కోట్ల అప్పు ఉందనీ,ఈ దోపిడీ దారు జగన రెడ్డికి సంపద సృష్టి చేతకాదు. కడప స్టీల్ ప్లాంట్ వచ్చుంటే లక్షలమందికి ఉద్యోగాలు వచ్చేవి. కానీ చేతకాని జగన్ రెడ్డి మొత్తం నాశనం చేశారు. నేను కియా తెచ్చాననీ, గొల్లపల్లి రిజర్వాయర్ కట్టి నీళ్లిచ్చానని ,ఇవాళ 12 లక్షల కార్లు కరువు సీమలో తయారై ప్రపంచమంతా పరుగులు పెడుతున్నాయనీ, నా బ్రాండ్ కియా తేవడం జగన్ రెడ్డి బ్రాండ్ స్టీల్ ప్లాంట్ కు మళ్లీ మళ్లీ రిబ్బన్ కటింగ్ చేయడమని ,కప్పం చెల్లించలేక కియా , అమర్ రాజా పక్క రాష్ట్రాలకు పారిపోయే పరిస్థితి. సీమ గతిని మార్చేది నీళ్లు,విద్య, పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు. ఇది జరిగితే రాయలసీమ కోనసీమగా మారుతుంది అన్నారు.

## బాబాయిని చంపినోణ్ణి ఎంపీగా నిలబెట్టి ఓట్లు అడుగుతావా?

బాబాయిని చంపినోడిని ఎంపీగా నిలబెట్టి జగన్ రెడ్డి ఓట్లు వేయమంటున్నాడు అంటే ఇక ప్రజలే ఆలోచించాలని, బాబాయిని ఎవరు చంపారో కడప జిల్లా ప్రజలతో పాటు, రాష్ట్రం లో ఉన్న అందరికి తెలుసని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ముందుటెండలో వచ్చిన మీలో బాధ, ఉక్రోషం కనిపిస్తోందనీ, జగన్ రెడ్డి ఎడమ చేత్తో 10 రూపాయలు ఇచ్చి 100 రూపాయలు రూపాయలు లాగుతున్నాడనీ , ఒక్క కరెంటు విషయంలోనే ఒక్కో కుటుంబంపై 30 వేల భారం పడుతోందనీ, ఇసుక దొరుకకుండా చేసి 40 లక్షలమంది భవన నిర్మాణ కార్మికులను రోడ్డున పడేశాడనీ, మంచి చేసి ఉంటేనే ఓటేయమని జగన్ రెడ్డి చెప్పాడనీ, అతని వల్ల నష్టం జరిగిందని భావిస్తే టీడీపీకి ఓటేయాలి అని చంద్రబాబు పిలుపునిచ్చారు. సొంత చెల్లెల్లే చీకొడుతున్నారంటే మరి జగన్ రెడ్డి ఎవరికి న్యాయం చేశారు ప్రజల అర్థం చేసుకోవాలని, ఇప్పటికైనా మాయ మాటలు, అమాయకపు నటన చూసి మోసపోవద్దని ఆయన కోరారు.

## ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు

జాబు రావాలంటే బాబు రావాలి-గంజాయి తాగాలంటే జగన్ రెడ్డి రావాలనీ ,వచ్చే ఐదేళ్లలో 25 లక్షల ఉద్యోగాలు ఇస్తాను. మెగా డీఎస్సీ నిర్వహిస్తాను. ముఖ్యమంత్రిగా నేను 8 సార్లు, ఎన్టీఆర్ 3 సార్లు డీఎస్సీ పెట్టాం. ఐదేళ్లలో జగన్ రెడ్డి డీఎస్సీ పెట్టాడా అని చంద్రబాబు ప్రశ్నించారు.ఇంటి నుంచే కూర్చిన పనిచేసేలా వర్క్ ఫ్రమ్ హోమ్ తెస్తాను. ప్రొద్దుటూరులో ఒక ఐటీ పార్క్ తెస్తాను. అన్ని సౌకర్యాలు ఏర్పాటుచేస్తాను. ఏపీని ప్రపంచానికి అనుసంధానం చేస్తాను. ఇంటింటికీ మంచినీళ్లిస్తా. బీసీలకు 50 ఏళ్లకే పించను ఇస్తాను. పెన్షన్ 4 వేలు చేస్తాం. 3వ తేదీకి 4 వేలు ఇంటికే పంపిస్తా. 3 నెలలూ పెన్షన్ తీసుకోకపోతే 12 వేలూ ఒకేసారి ఇస్తాం. మైనారిటీలు ఎవరూ జగన్ రెడ్డి మాటలు నమ్మొద్దు . అవినాష్ రెడ్డిని కాపాడుకునేందుకు ముస్లింల హక్కులను కాలరాశాడు. ఎన్డీఏ ఉన్నప్పటికీ 4 శాతం రిజర్వేషన్లు కాపాడాను. సామాజిక న్యాయం గురించి మాట్లాడే అర్హత ఉందా జగన్ రెడ్డికి లేదని, మాదిగలకు ఏబీసీడీ క్యాటగిరి ఇచ్చేందుకు ఎన్డీఏ ముందుకొచ్చిందనీ, సమాజంలో జనాభా దామాషా ప్రకారం అందరికీ న్యాయం చేస్తామని ఆయన తెలియజేశారు.

## రాచమల్లు కాదు పొద్దుటూరుకు రాచముల్లు

స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు ప్రొద్దుటూరుకు రాచముల్లు లా తయారయ్యి మొత్తం దోచేశాడనీ ,బియ్యం, మద్యం, మాఫియా, డీజిల్ అన్నింటిలో వాటా ఉందా లేదా ఆయన ప్రశ్నించారు. సెటిల్ మెంట్లు చేస్తూ ,సంఘ విద్రోహక శక్తులను తరిమికొట్టాలనీ, సీఎం రిలీఫ్ ఫండ్ 131 కోట్లు బొక్కేశాడనీ ,అన్నింటికీ ఫిక్స్ డ్ రేట్లు పెట్టి, రాచమల్లు 2 వేల కోట్ల పై మాటే సంపాదించారని, అక్రమ సంపాదనలో ఆరితేరిపోయారని, ఎర్రచందనం వ్యాపారం చేస్తూ ,బీసీ నేత నందం సుబ్బయ్యను దారుణంగా చంపారనీ ,నేను ఆ కుటుంబాన్ని ఆదుకుని 20 లక్షలిచ్చాననీ,ఈసారి వరదరాజులు రెడ్డిని గెలిపిస్తే, ప్రొద్దుటూరు దశ మారిపోతుందనీ ,సైకోని తరిమికొట్టి టీడీపీ, బీజేపీ, జనసేన కూటమికి పట్టం చెప్పాలని చంద్రబాబు నాయుడు ప్రజలను కోరారు.

# రాష్ట్రంలో అక్రమాలను అడ్డుకునేందుకే

మొదటిపేజీ తరువాయి

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మచ్చలేని నాయకుడని ఆయనకు అన్ని కులాలు, మతాలు ఒక్కటేనని ప్రపంచ దేశాలలో ఐదు ముస్లిం దేశాలు మోడీకి మద్దతు ఇసన్నాయని. మైనారిటీలకు బిజెపి శత్రువు కాదని. బిజెపి చేస్తున్నఅభివృద్ధి చూసి ఓర్వలేని వారు దుష్ప్రచారం చేస్తున్నారని గత పది సంవత్సరాలలో ఎంపీ మిథున్ రెడ్డి ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని పుంగనూరు శాసనసభ్యుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి 40 సంవత్సరాల మునుపు చిన్న కాంట్రాక్టర్ గా ఉండేవాడని రాజకీయాలను అడ్డం పెట్టుకొని వేల కోట్ల రూపాయలు సంపాదించుకున్నారని తంబళ్లపల్లి శాసనసభ్యుడు పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి చేస్తున్న అరాచకాలుకు అంతులేకుండా పోయాయని . మే 13న జరిగే ఎన్నికలలో ఈ ముగ్గురిని ఓటర్లు ఇంటికి పంపిస్తారని కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు ఈ సమావేశంలో పీలేరు మదనపల్లి తంబళ్లపల్లి పుంగునూరు శాసనసభ టిడిపి అభ్యర్థులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, షాజహాన్ భాష, జయ చంద్ర రెడ్డి , చల్లా రామచంద్రారెడ్డి, కోడూరు జనసేన నాయకుడు భాస్కర తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# రాష్ట్రంలో వైఎస్సార్సీపీ విజయకేతనం ఎగురవేయాలి

కడప ఏడురోడ్లు మేజర్‌న్యూస్: రాష్ట్రంలో జిల్లాలో టీడీపీ భూస్థాపితమయ్యే రోజులు దగ్గర పడ్డాయని కడప, రాష్ట్రంలోని అన్ని జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో వైఎస్సార్ సీపీ విజయకేతనం ఎగురవేయాలని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, మైనార్టీ శాఖ మంత్రి వర్యులు ఎస్.బి అంజద్ బాష, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కడప నగర మేయర్ కే సురేష్ బాబు లు పిలుపు నిచ్చారు. నగరంలోని స్థానిక అమీన్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో... దాదాపు 200 కుటుంబాలకు చెందిన తెదేపా నాయకులు, కార్య కర్తలు ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కడప నగర మేయర్ కే సురేష్ బాబుల ఆధ్వ ర్యంలో గత శు క్రవారం వైసీపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు అంది స్తున్న ప్రజా రంజక పాలనకు ఆకర్షితులై 39,38,37,41,42, డివిజన్లో పరిధిలో టీడీపీ నాయకులు ముస్తాక్, అఫీల్, నంద లూరు ఫయాజ్, జిలాని,మస్తాన్, అఫ్రోజ్, అమీర్, జాకీర్, రహీంతో పాటు 190 కుటుంబాలు వైసీపీ లో చేర రన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి అంజాద్బాష, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కడప నగర మేయర్ కే సురేష్ బాబులు పార్టీలో చేరిన ముఖ్య నేతలు, కార్యకర్తలకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం నాయ కులు మాట్లాడుతూ.. జిల్లాలో ఇక తెదేపా భూస్థాపితమయ్యే రోజులు దగ్గర పడ్డాయ న్నారు. వైఎస్ఆర్సిపి సిద్ధాంతాలు నచ్చి, వైయస్ జగ న్మోహన్ రెడ్డి నాయక త్వంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్య క్రమాలకు ఆకర్షితు లమై స్వచ్ఛందంగా తాము పార్టీలో చేరడం జరిగిందన్నారు. రాబోవు ఎన్ని కల్లో వైఎస్ఆర్సీపీ బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ అంజాద్ భాషా ను భారీ మెజారిటీతో ఘన విజయం సాధించేలా గా ప్రతి ఒక్కరు కృషి చేస్తామని వాగ్దానం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డ్ చైర్మన్ పులి సునీల్ కుమార్,డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, జమాల్ వలి, సీనియర్ నాయకులు డాక్టర్ సోహెల్, మాజీ డిప్యూటీ మేయర్ నబి రసూల్, కాల్టెక్స్ ఇనాయతుల్లా, ఎండిహెచ్.నవీన్, మొహమ్మద్ అలీ భాగ్దాది, షాహిదర్ ఆజం, నయీమ్,చాన్ భాష, పవర్ అల్తాఫ్, తోట కృష్ణ , రమేష్ రెడ్డి, వినోద్ కుమార్, హీనా, కార్పొరేటర్లు అలీ అక్బర్ ,చాక్లెట్ గౌసేర్ , కమల్ భాష, ఇమ్రాన్, బాలస్వామి రెడ్డి, చెన్నయ్య, సుబ్బారెడ్డి, అజ్మతుల్లా ఖాన్, ఆరిఫ్, నాగేంద్రప్రసాద్, త్యాగరాజు,వైయస్సార్ సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

మొదటిపేజీ తరువాయి

# నా కార్యాచరణ ప్రకటిస్తా

మా నాన్న మాటలు కూడా లెక్కచేయకుండా ఆరోజు ఎన్నికల్లో పోటీచేస్తే అప్పుడు కూడా తన గుర్తు మొట్టమొదటగా సైకిల్ కేటాయించారని ఆ గుర్తుపైనే తనకు 28 వేల ఓట్లు వచ్చాయని తెలిపారు. ఒకసారి నిర్ణయం తీసుకుంటే వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని తెలిపారు. త్వరలోనే నా కేడర్ తీర్పుతో ఎన్నికల్లో పోటీ చేసి రాజంపేటలో బత్యాల సత్తా ఏమిటో ఈ ఎన్నికల్లో చూపిస్తానని తెలిపారు. ఇప్పటికే ఎంపీ అభ్యర్థి అయినటువంటి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి తనకు ఫోన్ చేసి తొందర పడొద్దు అని చెప్పా రన్నారు. అదేవిధంగా షర్మిల, సతీష్ రెడ్డిలతో పాటు పలువురు నేతలు పదే పదే ఫోన్లు చేస్తున్నారని చెప్పారు. కానీ ఈరోజు రేపు ఎల్లుండి కూడా తెలుగు దేశం పార్టీలోనే ఉంటానని చెప్పారు తర్వాత నా కేడర్ ఏ నిర్ణయం తీసుకుంటే ఆ నిర్ణయం ప్రకారం నడుచుకుంటానని అందులో ఏ సందేహం లేదని తెలియ జేసారు. ఈ సమావేశంలో పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్య కర్తలు, బత్యాల అభిమానులు పాల్గొన్నారు.

# సభను విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు: వరద



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: నియోజకవర్గ ప్రజలకు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు హృదయపూర్వక ధన్య వాదాలు.. శనివారం మండుటెండను సైతం లెక్క చేయకుండా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు రోడ్ షో లో పాల్గొని చివరి వరకు ఉండి సభను విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు టిడిపి అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి తెలిపారు.

# బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ

**అధికారంలోకి వచ్చిన వెంటనే బాబు సూపర్- 6 పథకాలు అమలు**



కడప సిటి, మేజర్‌న్యూస్ : టీడీపీ పొలిట్ బ్యూరో, కడప జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు ఆర్. శ్రీనివాస రెడ్డి, కడప నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఆర్ మాధవి రెడ్డిల అదేశాల మేరకు 26వ డివిజన్ టీడీపీ ఇంచార్జ్ చవలముడి శంకర్ ఆధ్వర్యంలో బూత్ నెంబర్ 164,లో ఇంటింటికి తిరిగి శంఖారావం బాబు సూపర్ – 6 పథకాలు స్థానిక ప్రజలకు క్లుప్తంగా వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో టిడిపి నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్ టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మసాపేట శివ, టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యవర్గ నిర్వాహక కార్యదర్శి కొమ్మలపాటి సుబ్బారాయుడు, తెలుగు మహిళ కడప పార్లమెంట్ ఉపాధ్యక్షురాలు చవలముడి మౌనిక, 164 బూత్ ఇన్‌చార్జ్ అచ్యుత్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ విశ్వనాథ్, టిఎన్ఎస్ఎఫ్ నగర ఉపాధ్యక్షురాలు జయశ్రీ, పద్మిని, చరణ్, పాల్గొన్నారు.

# సాయిపేట యూత్ మహేష్ ఆధ్వర్యంలో అన్నదానం



కడప ఏడురోడ్లు, మేజర్‌న్యూస్ : నగర పరిధిలోని సాయిపేట యూత్ మహేష్ ఆధ్వర్యంలో పాత రిమ్స్ ఆదరణ నిరాశ్రయుల ఆదరణ కేంద్రములో గత శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా అన్నదానం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన కష్టార్జితం లో అన్నం పెట్టడం సంతోసమని తెలిపారు. చిన్ననాటి కష్టాలను దృష్టిలో పెట్టుకొని అన్నం పంపిణి సంతోషాన్నిచ్చిందని తెలిపారు. ఈలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో చేయడం జరుగుతుందని చెప్పారు. ఇందులో పంపిణీలో మహిధర్ , చరణ్,అఖి ల్,తదితరులు నిరాశ్రయులు పాల్గొన్నారు

# కార్యాలయాల ముందర కంపు తొలగించని సిబ్బంది



చిట్వేలి మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం అపరిశుభ్రత వల్ల కలిగే ప్రమాదాలను నివారించవలసిన అధికారులే నిర్లక్ష్యం వహిస్తూ ఉంటే వాటిని శుభ్రం చేయవలసిన వారు శుభ్రం చేయకపోగా సమస్యల కోసం కార్యాలయాలకు వచ్చే ప్రజలు ఆ పరిస్థితిని చూసి ఆశ్చర్యపోతున్నారు. మండల కార్యాలయాల సముదాయం చిట్వేలిలో సచివాలయాలను తలపించే విధంగా ఉంది. మండల కార్యాలయాల ముందు భాగాన చెత్త పేరుకుపోయి ఉంటే పట్టించుకునే నాథుడే లేడు స్థానిక పంచాయతీ అధికారులు కానీ మండల అధికారులు కానీ ఏమాత్రం పరిశుభ్రత పైన బాధ్యత వహిస్తున్నారో అర్థమవుతుంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దగ్గరలో క్వార్టర్స్ ముందు బాగా నా భారీ స్థాయిలో చెత్త పేరుకుపోయి ఉంది కనీసం అపరిశుభ్రంగా ఉండడం వలన ఎలాంటి ప్రమాదాల ఉంటాయో అక్కడ పనిచేసే డాక్టర్లకు తెలియనిది కాదు కానీ వాటిని పై కూడా దృష్టి పెట్టకపోవడం ఎంతవరకు సమంజసం అని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులు ఆందోళన చెందుతున్నారు చిట్వేలులో అభివృద్ధి పథంలో దూసుకుపోతూ ఉన్న అంబేద్కర్ సర్కిల్ దగ్గర కూడా అపరిశుభ్రతకు ఆనవాలుగా తయారయ్యాయి స్థానిక పంచాయతీ కార్యదర్శులు వివరణ అడగగా తక్షణమే చర్యలు తీసుకుంటామని తెలియజేయడం కొసమెరుపు.

# మహిళలకు అన్ని రంగాలలో ప్రత్యేక స్థానం ఇవ్వాలి



కడప కల్చరల్, మేజర్‌న్యూస్: మహిళలకు అన్ని రంగాలలో ప్రత్యేక స్థానం ఇవ్వాలని మహిళలను అన్ని రంగాలలో ఉండే విధంగా ప్రోత్సహించాలని తెలుగుదేశం పార్టీ కడప నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ వి.ఎస్. అమీర్ బాబు సీనియర్ నాయకులు అలంకాన్‌పల్లి లక్ష్మీరెడ్డి సింగిల్ విండో మాజీ ప్రెసిడెంట్ మన్మోహన్‌రెడ్డిలు అన్నారు. శనివారం నగరంలోని అలంకాన్‌పల్లె లక్ష్మీరెడ్డి కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి సీనియర్ మహిళ నాయకురాళ్లను అంతర్జాతీయ మహిళా దినోత్సవాలనే కాకుండా అన్ని వేళలా మహిళలను గౌరవించడం నేర్చుకోవాలని సూచించారు. అనంతరం ప్రపంచంలోనే మహిళ అంటే అతి శక్తివంతమైన వ్యక్తి అన్నారు. ఈ ప్రపంచంలో సృష్టి కర్త అంటే ఒక వీర మహిళ. మహిళలందరినీ గౌరవించడం ద్వారా ప్రపంచంలోనే స్త్రీ మూర్తి లేనేదే సృష్టి లేదని అన్నారు, మహిళలు హక్కులుకోసం పోరాడి సాధించుకున్నారు. ఓటు వేసే హక్కును కల్పించాలని కోరుతూ ప్రదర్శనలు నిర్వహించారు. ఆ ప్రదర్శన ఫలితంగా 1999లో జాతీయ మహిళా దినోత్సవం ఏర్పడిందన్నారు. మా నాయకులు నారా చంద్రబాబు నాయుడు పరిపాలనలో కూడా మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలని డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపరిచే విధంగా చర్యలు చేపట్టారన్నారు ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ జయరాం రెడ్డి, పాలకొండ గుడి మాజీ చైర్మన్ ఓబుల్ రెడ్డి, తెలుగు యువత నగర మాజీ అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, కడప నగర మాజీ మైనార్టీ అధ్యక్షులు ఇమ్రాన్, 39వ డివిజన్ సీనియర్ నాయకులు ఇలియాస్, రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ, నూర్ భాషా, గంగులయ్య, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుడు అరెస్టు

**సిఐ చాంద్ బాషా**



వేంపల్లె, మేజర్‌న్యూస్: ఈనెల 24న రాత్రి స్థానిక గండిరోడ్డులోని శ్రీ సాయి రజిత పెట్రోల్ బంకు సమీపంలో కత్తులతో దాడి చేసుకున్న సంఘటన అందరికీ తెలిసిందే. ఈ దాడిలో నరసింహులు(18) అనే యువకుడు 26వ తేదీ తెల్లవారుజామున కడప రిమ్స్ లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సిఐ చాంద్ బాషా వెల్లడించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ హత్యకు సంబంధించి నిందితుడు తమ్మిశెట్టి నాగేంద్ర(35)ను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. వివరాల్లోకి వెళితే స్థానిక శ్రీరామనగర్ ప్రాంతానికి చెందిన గోగుల శ్రీనివాసులు, గోగుల నర్సింహులు, వల్లెపు శివలు మద్యం సేవించి ఉండగా అదే ప్రాంతానికి చెందిన తమ్మిశెట్టి నాగేంద్ర వేరే మహిళతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడని అవమాన పరిచారు. ఆ తర్వాత ఇరువురికి మాట మాట పెరిగి కత్తులతో దాడి చేసుకున్నారు. నాగేంద్ర ముగ్గురిలో ఒకరినైనా చంపితే గానీ నాగురించి నలుగురిలో మాట్లాడకుండా ఉంటారనే ఉద్దేశంతో నాగేంద్ర వద్ద ఉన్న పిడి బాకుతో మొదట శ్రీనివాసులు కడుపులో పొడిచినట్లు తెలిపారు. అంతలో గోగుల నరసింహులు, వల్లెపు శివలు అడ్డుపడగా వారిని కూడా పిడిబాకుతో కత్తి పోట్లు పొడవడంతో రక్త గాయాలయ్యాయి. అలాగే అదే పిడిబాకుతో నాగేంద్రను కూడా తొడలో పొడిచి గాయపరిచారు. స్థానికులు గమనించి రక్త గాయాలతో ఉన్న నలుగురిని వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్ కు తరలించగా. చికిత్స పొందుతూ 26వ తేదీ తెల్లవారుజామున 3 గంటలకు గోగుల నరసింహులు మృతి చెందాడు. అయితే నిందితుడు నాగేంద్ర చికిత్స అనంతరం డిస్చార్జ్ అయి ఇంటికి రావడంతో అతనిపై హత్య కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనంతరం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సిఐ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్ కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు మానవత మాసాంతర సమావేశం

**అధ్యక్షుడు చల్లా బాలాజీ**



వేంపల్లె, మేజర్‌న్యూస్: వివిధ రకాల సేవలు అందిస్తున్న మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నేడు ఆదివారం మాసాంతర సమావేశం నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు చల్లా బాలాజీ తెలిపారు. స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో ఉదయం 8.30 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. మానవత భవిష్యత్తు కార్యాచరణ గురించి, సేవలు విస్తృతం చేసేందుకు సన్నాహాలు, సూచనలపై సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి సమాజంలోని అభాగ్యులకు సేవలందించే దిశగా అడుగులు వేద్దామని ఆయన పిలుపునిచ్చారు.

# బీసీలు అంటే బ్యాక్ వర్డ్ క్లాసెస్ కాదు బ్యాక్ బోన్స్ మండిపల్లి

చిన్నమండెం మేజర్‌న్యూస్: శనివారం రోజు మధ్యాహ్నం నియోజకవర్గంలోని చిన్నమండెం మండలంలో ఏర్పాటుచేసిన జయహో బీసీ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాయచోటి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు మాట్లాడుతూ 1982లో ఏపీలో ఎక్కడ ఏ కులం ఉందో తెలియదు, ఎక్కడ బీసీలు ఉంటున్నారో తెలియదు... అటువంటి వారిని ఒక వేదికి పైకి తెచ్చి సర్పంచులుగా, ఎంపీటీసీలుగా చేయడమే కాకుండా పార్లమెంటుకు,ఇటు అసెంబ్లీకి పంపించిన ఘనత టీడీపీదేనన్నారు. బడుగు బలహీన వర్గాల వారికి కూడా అవకాశాలు కల్పిస్తూ తెలుగుదేశం పార్టీ ముందుకు నడిపిస్తోంది.బీసీల కోసం చంద్రబాబునాయుడు ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. 2014 నుంచి 2019 వరకు విద్య పరంగా,ఉపాధి పరంగా కోట్ల రూపాయలతో అనేక పథకాలు తీసుకువచ్చారు అన్నారు. కానీ,ఒక్క అవకాశం అంటూ 2019లో ఈ దుర్మార్గుడు జగన్ అధికారంలోకి వచ్చాక అత్యధికంగా నష్టపోయింది బీసీలే .ఇవాళ బీసీలకు దేంట్లోనైనా న్యాయం జరుగుతోందా అనేది మనమందరంపరిశీలించుకోవాలి. రాబోయే ఎన్నికల్లో తాను గెలిచి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి ఒక్క కార్యకర్తలను తమ కుటుంబ సభ్యులుగా చూడడమే కాకుండా బీసీలకు సర్పంచులుగా ఎంపీటీసీలుగా గెలిపించుకునే బాధ్యతను తీసుకుంటానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా,రవీంద్రారెడ్డి,అలగాని రెడ్డప్ప బీసీ జనరల్ సెక్రెటరీ, జనార్దన్ గౌడ్ కురుబ సంఘం అధ్యక్షులు, దుర్గాప్రసాద్ బెస్త సంఘం అధ్యక్షులు, జ్ఞానమూర్తి రజక సంఘం అధ్యక్షుడు, మల్లికార్జున దేవగుడిపల్లి మాజీ సర్పంచ్, రెడ్డప్ప మూవీ వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షుడు, నూర్ భాషా మాజీ సర్పంచ్, సాంబశివయ్య సాధికార సంఘం అధ్యక్షులు, గురవయ్య మాజీ సర్పంచ్ వండాడి, మీసాల చిన్నప్ప, చిన్న రెడ్డయ్య ఎంపీటీసీ, శివప్రసాద్ రెడ్డి ఎక్స్ ఎంపీటీసీ మోటకట్ల, రఘునాథ కురవపల్లి, అక్రమ్,పతే ఖాన్, తౌసిద్ ఖాన్, సబ్జాద్ ఖాన్, శివయ్య బీసీ సెల్,వేల్పుల సిద్దయ్య సైపుల్ల, షకీర్ మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

# ఐటి శాఖ నోటీసులను తక్షణమే ఉపసంహరించుకోవాలి

**బద్వేల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కమల్ ప్రభాస్ డిమాండ్**



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్లలోని బద్వేల్ కాంగ్రెస్ పార్టీ మాజీ శాసనసభ్యురాలు కమలమ్మ స్వగృహం నందు గిరి నగర్ యూత్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బద్వేల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కమల్ ప్రభాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 1823 కోట్ల రూపాయలను చెల్లించాలని ఐటి శాఖ అక్రమంగా నోటీసులు ఇచ్చారన్నారు. బిజెపి ప్రభుత్వం పన్ను ఉగ్రవాదానికి పాల్పడుతుందని రాహుల్ గాంధీ పేర్కొనడం జరిగిందన్నారు. బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తామని, అలాగే కాంగ్రెస్ పార్టీకి ఐటి శాఖ ఇచ్చిన అక్రమ నోటీసులు తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీరెడ్డి, శిఖామణి, ఇందిరమ్మ అభయం కోఆర్డినేటర్ ప్రసాద్, రవి, చిన్న తదితరులు పాల్గొన్నారు.

# మిట్స్ ఎంసీఏ పూర్వవిద్యార్థుల అపూర్వ కలయిక



కురబలకోట, మేజర్‌న్యూస్: మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు ఏం.సి.ఏ విభాగము వారు పూర్వ విద్యార్థుల కలయిక కార్యక్రమంలో భాగంగా శనివారం అల్యూమిని మీట్ ఏర్పాటు చేశారు.కళాశాలలో ఏం.సి.ఏ మొదటి బ్యాచ్ 2004-2007 విద్యార్థులు కళాశాలలో సందడి చేసినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది తమ విద్యార్థులు ప్రముఖ ఐటీ కంపెనీలలో ఉన్నత స్థానాలలో ఉన్నారని,వారితో ప్రస్తుతం ఉన్న విద్యార్థులకు ప్రేరణ అని అన్నారు.ప్రస్తుతం ఉన్న టెక్నాలజీ లతో సహా విద్యార్థులకు ఎలా ఉండాలనే విషయాన్నీ విద్యార్థులకు అల్యూమిని విద్యార్థులు వివరించారని, వారు పనిచేస్తున్న కంపెనీలలో ఇంటెర్షిప్ ను విద్యార్థులకు ఆఫర్ చేస్తామని అన్నారని ప్రిన్సిపాల్ తెలిపారు.అల్యూమిని విద్యార్థులు ప్రస్తుతం ఉన్న విద్యార్థులతో ఇంటరాక్షన్ అవ్వడం జరిగింది.అదేవిధంగా పూర్వవిద్యార్థులు తమ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఏం.సి.ఏ విభాగాధిపతి డాక్టర్ నవీన్ కుమార్,అలుమిని కో-ఆర్డినేటర్ కిరణ్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకు కాంగ్రెస్ పార్టీకి శ్రీకారం చుట్టిన వై.ఎస్.షర్మిల

### హాజరైన మదనపల్లె నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్



మదనపల్లె, మేజర్‌న్యూస్ : ఏపీలో ఇందిరమ్మ రాజ్యస్థాపన లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ వ్యూహాలు రచిస్తోంది.ఇందులో భాగంగా శనివారం విజయవాడలోని ఎస్.ఎస్.కన్వెన్షన్ సెంటరులో ఇందిరమ్మ రాజ్యం- ఇంటింటా సౌభాగ్యం పేరిట గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమానికి ఏపీసిసి అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి రాయలసీమ జిల్లాల కార్యనిర్వాహక అధ్యక్షులు జంగా గౌతమ్,అన్నమయ్య జిల్లా అధ్యక్షులు షేక్ అల్లా బకాష్,మదనపల్లి నియోజకవర్గం నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ ఇతర ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్.రెడ్డి సాహెబ్ అటు దేశంలో ఇటు రాష్ట్రంలో గతితప్పిన పాలన గాడిన పడాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. ఇప్పటికే అభయ హస్తం పథకానికి ప్రజల నుండి మంచి స్పందన లభిస్తోందన్నారు. ఇందిరమ్మ రాజ్యం, ఇంటింటా సౌభాగ్యం పేరుతో కాంగ్రెస్ పార్టీ యొక్క సిద్ధాంతాలను,పథకాలను ప్రజలకు వివరిస్తామన్నారు.ఈ సమావేశంలో వై.ఎస్.షర్మిల ప్రసంగం ఎంతో అద్భుతంగా ఉందని, ఇది పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందన్నారు.దేశంలో రాహుల్ గాంధీ, రాష్ట్రంలో వై.ఎస్ షర్మిల నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా నాయకులు,కార్యకర్తలు పనిచేయాలని, తద్వారా రాహుల్ గాంధీని దేశ ప్రధానిగా చూడాలన్న స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి కలను సాకారం చేద్దామన్నారు.

# అంబేద్కర్ కలలు కన్న రాజ్యాన్ని నిర్మిద్దాం

### జేబీపీ రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి సురేంద్రారెడ్డి



వీరబల్లి, మేజర్‌న్యూస్ : డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కలలు కన్న సమాజ రాజ్యం నిర్మించడానికి జై బీమ్ రావ్ భారత్ పార్టీ పుట్టుకొచ్చింది అని జేబీపీ పార్టీ రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి విఆర్డీఎస్ సురేంద్రారెడ్డి తెలిపారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా జేబీపీ పార్టీ వ్యస్థాపకుడు మాజీ న్యాయమూర్తి జడా శ్రావణ్ కుమార్ మేనిఫెస్టో రూపొందించడం జరిగింది అన్నారు. ఓటును సద్వినియోగం చేసుకోవడంలో తరతరాలుగా విఫలమవుతూనే ఉన్నామని అందుకే మనం ఎంత ఎదిగినా ఏ స్థాయికి వెళ్లిన సమాజం అంటరానివాడిగానే చూస్తోందని అన్నారు. ఓటు వెయ్యాల్సింది కులానికో,మతానికో కాదని సమాజ హితానికి మంచి వ్యక్తిత్వం ఉన్న నాయకుని ఎన్నుకోవాలని తెలిపారు. రాజంపేట నియోజకవర్గంలో జైబీమ్ రావ్ భారత్ పార్టీ బలపరుస్తున్న సురేంద్రారెడ్డికి "కోటు" గుర్తుపై ఓటు వేసి బలపర్చడానికి యువత నడుం బిగించాలన్నారు. నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత,రైతుల సమస్యలపై జేబీపీ పార్టీ నిరంతర పోరాటం చేస్తామని తెలిపారు.

# నూతన మున్సిపాలిటి భవనం నిర్మాణం చేపట్టొద్దు

### హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ
### బాధితురాలు రామాపురం వెంకటమ్మ వెల్లడి



మదనపల్లె, మేజర్‌న్యూస్ : మదనపల్లి మండలం,కొండామర్రి పల్లి గ్రామ పంచాయతీకి చెందిన రామాపురం వెంకటమ్మకు సర్వే నంబరు 235/3లో 2.5 ఎకరాల భూమిని గత 40 సంవత్సరాలుగా రెవెన్యూ రికార్డులు కలిగి వ్యవసాయం చేసుకుంటోంది.ఆమెకు చెందిన స్థలంలో మదనపల్లి మండలం రెవెన్యూ అధికారులు మదనపల్లి మున్సిపాలిటీ కార్యాలయం నూతన భవనం నిర్మాణానికి స్థలము కేటాయించడాన్ని బాధితురాలు రామాపురం వెంకటమ్మ హైకోర్టును ఆశ్రయించారు.ఇప్పటికే ఆమె వన్-బి,అడంగల్,పాస్ పుస్తకం,ఫోర్ బుక్ లో ఉన్న తన భూమిపై జిల్లా కలెక్టర్ ఉత్తర్వులను,మున్సిపాలిటీ కౌన్సిల్ తీర్మానాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో రెడ్ పిటిషన్ వేశారు.దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు ఈనెల 19వ తేదీన హైకోర్టు న్యాయమూర్తి మండల తాహసిల్దార్,ఆర్డిఓకు జాయింట్ కలెక్టర్,జిల్లా కలెక్టరుకి ఉత్తర్వులు ఇస్తూ తమకు చెందిన స్థలంలో నూతన మున్సిపల్ భవన నిర్మాణం చేపట్టరాదని రామాపురం వెంకటమ్మ శనివారం తెలిపారు.అలాగే మునిసిపాలిటీ నూతన కార్యాలయ భవన నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని నిలుపుదల చేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని ఆమె చెప్పారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు

### ఇద్దరికీ తీవ్ర గాయాలు



చెన్నూరు మేజర్‌న్యూస్: ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొని ఇద్దరికీ తీవ్రంగా గాయాలైన సంఘటన మండల పరిధిలోని కడప కర్నూలు జాతీయ రహదారిలోని పాలంపల్లె టోల్ ప్లాజా సమీపాన శనివారం రాత్రి చోటు చేసుకుంది.పోలీసుల ప్రాథమిక సమాచారం మేరకు చెన్నూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖాదర్ ఖాన్ కోట్టాలకు చెందిన ఆంజనేయులు, పుల్లయ్యలు వ్యక్తిగత పనులపై ఖాదర్ ఖాన్ కొట్టాల నుండి, చెన్నూరుకు వెళుతున్న క్రమంలో మైదుకూరు నుండి కడపకు వెళుతున్న కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ద్విచక్ర వాహనంలో వస్తున్న ఆంజనేయులు పుల్లయ్యకు తీవ్రంగా గాయాలు కావడంతో వారిని చికిత్స నిమిత్తం 108 వాహనంలో కడప రిమ్స్ కు తరలించారు.ఈ సంఘటనపై వరాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

# సీఎం జగన్ మేమంతా సిద్ధం సభకు ముమ్మర ఏర్పాట్లు

### పరిశీలించిన ఎంపీ మిథున్ రెడ్డి,ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి



మదనపల్లె, మేజర్‌న్యూస్ : ఏప్రిల్ 2వ తేది (మంగళవారం) అన్నమయ్య జిల్లా,మదనపల్లె పట్టణంలో జరుగనున్న సి.ఎం.జగన్మోహన్ రెడ్డి మేమంతా సిద్ధం బస్సు యాత్ర సభ ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి,రామచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే మరియు మాజీ ఎమ్మెల్సి డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి,ఎపిఎండిసి చైర్ పర్సన్ షమీమ్ అస్లాం,ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ లతో కలసి పరిశీలించడం జరిగింది.శనివారం కదిరి రోడ్డు నందు టిప్పు సుల్తాన్ మైదానం నందు చురుగ్గా జరుగుతున్న వేదిక నిర్మాణం పనులు,ఏర్పాట్లను తెలుసుకొన్నారు.అలాగే వాహనాలు పార్కింగ్ చేసే ప్రదేశాన్ని పరిశీలించారు.ముఖ్యమంత్రి హాజరయ్యే మేమంతా సిద్ధం బస్సు యాత్ర కార్యక్రమాన్ని జయప్రదం చేయడంపైన పార్టీ నాయకులకు ఎంపీ దిశానిర్దేశం చేశారు.పార్టీ శ్రేణులు అందరితో సమన్వయం చేసుకొని ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసి పార్టీ గెలుపుకు సంకేతం ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ మనుజా రెడ్డి,జడ్పిటిసి ఉదయ్ కుమార్,అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ. కరీముల్లా,రాజంపేట పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి లియాఖత్ అలీ, మున్సిపల్ వైస్ చైర్మన్లు జింకా చలపతి,నూర్ అజాం,యువ నాయకుడు హర్షవర్ధన్ రెడ్డి,జేసియస్ ఇంచార్జి మునిశేఖర్,బావాజాన్,బాల గంగాధర్ రెడ్డి, సలీం, కౌన్సిలర్లు ఖాజా,ఈశ్వర్ నాయక్,రఫీ,క్రిస్టియన్ సెల్ జిల్లా అధ్యక్షులు బోనాసి జాన్ బాబు,తట్టి నాగరాజ రెడ్డి,సురేంద్ర, కోటూరి ఈశ్వరతోపాటు నాయకులు,పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# కదిలిన తెలుగుదేశం పార్టీ ప్రచార రథాలు : జునైద్ అక్బరీ



మదనపల్లె, మేజర్‌న్యూస్: త్వరలో జరుగబోవు శాసనసభ ఎన్నికలకు మదనపల్లి నియోజకవర్గం ఉమ్మడి పార్టీల అభ్యర్థి షాజహాన్ బాషా అన్ని విధాలా సమాయత్తమవుతున్నారు. ఇప్పటికే టిడిపి,జనసేన,బిజెపిల నాయకులను కలిసి వారి మద్దతు కూడగట్టడంలో సఫలమయ్యారు.ఈ నేపథ్యంలో శనివారం షాజహాన్ బాషా తనయుడు, యువనాయకుడు జునైద్ అక్బరీ తెదేపా నాయకులతో కలిసి ప్రచార రథాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా జునైద్ అక్బరీ మాట్లాడుతూ ఎన్నికల సంగ్రామానికి పార్టీ శ్రేణులు ఉత్సాహంతో ఉరకలేస్తున్నాయన్నారు.ఇక ప్రచార రథాలతో నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జోరు కొనసాగనున్నదన్నారు. అనంతరం జిల్లా సాంస్కృతిక, కళల విభాగం నాయకులు డ్యాన్స్ రెడ్డెప్ప మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజల అభిమానాన్ని చూరగొన్న నాయకుడు షాజహాన్ బాషా అన్నారు.గతంలో ఎమ్మెల్యేగా పనిచేసినప్పుడు నియోజకవర్గాన్ని ఆయన ఎంతో అభివృద్ధి చేశాడని కొనియాడారు.నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పరితపించే నాయకుడు షాజహాన్ బాషాను అఖండ మెజారిటీతో గెలిపించేందుకు ప్రజలు నిర్ణయించుకున్నారన్నారు.అంతే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా సైకిల్ ప్రభంజనం సృష్టిస్తుందని,తద్వారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డ్యాన్స్ రెడ్డెప్ప,బాలమాలి శేఖర్,తౌఫిక్,ఖాజా హుస్సేన్,బీదం గురునాథ్ యాదవ్ (చిప్పిలి),జీవి నాయుడు,హసీనా,నందిని తదితరులు పాల్గొన్నారు.

# ఆరవ తరగతి ప్రవేశాలకు దరఖాస్తు గడువు పొడిగింపు

ములకలచెరువు, మేజర్‌న్యూస్ : ములకలచెరువు ఆదర్శ పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశాలకు ఏప్రిల్ 21న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్టు పాఠశాల ప్రిన్సిపల్ కవిత తెలిపారు.ఆదర్శ పాఠశాలలో ఆదివారం ఉదయం10 గంటల నుంచి 12 గంటలకు ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. ఈ ప్రవేశ పరీక్షకు విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. విద్యార్థుల సౌకర్యార్థం దరఖాస్తు గడువును వచ్చే నెల 6 వరకు పొడిగించామని తెలిపారు. ప్రవేశ పరీక్షను 5వ తరగతి స్థాయిలో తెలుగు, ఇంగ్లిష్ మీడియంలో రాయవచ్చునని విద్యార్థులు WWW.cse.ap.gov.in/apms.ap.gov.in దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# ప్రతి ఒక్కరి సంక్షేమమే వైఎస్ఆర్సిపి లక్ష్యం

## పెనగలూరులో ప్రారంభమైన వైసీపీ ప్రచారం - సంక్షేమ పథకాలను వివరించిన కొరముట్ల





పెనగలూరు, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరి సంక్షేమమే వైయస్సార్సీపీ లక్ష్యమని, మరోసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే పేదలకు మంచి జరుగుతుందని రైల్వే కోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు తెలియజేశారు. శనివారం సార్వత్రిక ఎన్నికల ప్రచారాన్ని ఆయన పెనగలూరు మండలంలో అట్టహాసంగా భారిగా హాజరైన వైసీపీ నాయకులు కార్యకర్తలు సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మరొకసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని, రాజంపేట పార్లమెంటు సభ్యులుగా పీవీ మిథున్‌రెడ్డిని, రైల్వేకోడూరు శాసనసభ్యుడుగా కొరముట్ల శ్రీనివాసులు అయిన నన్ను మరల అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పెనగలూరు మండలం నారాయణ నెల్లూరు పంచాయతీ నందు శనివారం నుండి ప్రచారం కార్యక్రమం మొదలుపెట్టి, ప్రతి ఇంటికి ప్రతి గడపకు వెళ్లి చేసిన సంక్షేమం అభివృద్ధి కార్యక్రమలు ను వారికి వివరించి ఓటు వేయాలని ప్రభుత్వ విప్ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డి, వైస్ ఎంపీపీ కొండూరు విజయ రెడ్డి అభ్యర్థించారు. ఈ సందర్భంగా భారీగా కార్యకర్తలు నాయకులు హాజరై రాబోయే ఎన్నికల్లో వైసిపి విజయం సాధించడం ఖాయమనీ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మండల కన్వీనర్ కేతు చక్రపాణి,జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, ,వైస్ ఎంపీపీ రోశయ్య, కోడూరు వైస్ ఎంపీపీ ధ్వజా రెడ్డి, జడ్పిటి సుబ్బరాయుడు, రత్నమ్మ, స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ హేమనువర్మ, స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్స్, మడగలం శ్రీనువాసులు, ముజీబ్,ఓజీ శ్రీనివాసులు రెడ్డి, పుల్లంపేట సినియర్ నాయకులు బీకే మణి, చిట్వేల్ సినియర్ నాయకులు ఎల్వి మోహన్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, సానపురెడ్డి,చిన్న వెంగల్ రెడ్డి, గుండ్లురు ఈశ్వరయ్య, లాడెన్ బాషా, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# రిగ్గింగ్‌ను ఆపగలిగితే గెలుపు మనదే

## టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: పులివెందుల నియోజకవర్గంలో రిగ్గింగ్ జరగకుండా ఆపడమే మన లక్ష్యం అని పులివెందుల టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి అన్నారు. శనివారం పులివెందులలోని పార్టీ కార్యాలయంలో మున్సిపాలిటీ నాయకులు కార్యకర్తలకు శనివారం సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో అన్ని పోలింగ్ బూతుల్లో రిగ్గింగ్ జరగకుండా చూసే బాధ్యత టీడీపి నాయకులు కార్యకర్తలపై ఉందని రిగ్గింగ్ జరగకుంటే జగన్మోహన్ రెడ్డి ఓడిపోయే అవకాశం ఉంటుందని రిగ్గింగ్ ను పూర్తిస్థాయిలో ఆపేలా బూత్ లెవెల్ సభ్యులు చూసుకోవాలని అన్నారు. పులివెందుల మున్సిపాలిటీలో రిగ్గింగ్‌ను ఆపగలిగితే మనకే అత్యధికంగా ఓట్లు వచ్చే అవకాశం ఉంటుందని ఓటర్లను స్వేచ్ఛగా ఓటు వేసే వాతావరణాన్ని మనమే తీసుకురావాలని కోరారు. టీడీపి గెలుపు కొరకు కృషి చేసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని ఈ సందర్భంగా తెలిపారు. పోలింగ్ సమయంలో ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటానని పోలింగ్ బూత్ దగ్గరికి నేనే వస్తానని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు వెంకటరామిరెడ్డి, రఘునాథ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఫనిల్‌రెడ్డి, మున్సిపాలిటీ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అవ్వ తాతల పింఛన్లను ఇంటి వద్దకే పంపిన ఘనత జగనన్నదే



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పట్టణంలో వాసవి నగర్ నుండి వైయస్సార్ సిపి ఎన్నికల ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి మరియు ఎమ్మెల్యే డాక్టర్ సుధ ప్రారంభించారు. ప్రతి ఇంటికి తిరుగుతూ కడప ఎంపీ అభ్యర్థి వైయస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి సుధల ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ఎన్నికల సమయంలో చెప్పిన ప్రతి హామీని ఆయన ముఖ్యమంత్రి అయ్యాక అమలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణ రెడ్డి , ఆప్కాస్ స్టేట్ బోర్డు డైరెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, శివరాం రెడ్డి, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్,వైస్ ఎంపీపీ రాజశేఖర్, రంగసముద్రం పం చాయతీ సర్పంచ్ చిత్త రవి ప్రకాష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజీవ్ భాష, హబీబ్, ముంతాజ్ బేగం, ఉప సర్పంచ్ రాళ్లపల్లి రవికుమార్, నరసింహులు, గంట రామ్మోహన్ రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ అల్లా, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సభ విజయవంతం టిడిపి శ్రేణుల్లో జోష్



బద్వేల్ మేజర్‌న్యూస్: బద్వేల్ నియోజవర్గ కేంద్రమైన బద్వేల్ చెన్నంపల్లి ఆర్ఆర్ కన్వెన్షన్ హాల్లో శనివారం సాయంత్రం జరిగిన తెలుగుదేశం పార్టీ ,జనసేన ,బిజెపి శ్రేణుల ఆత్మీయ సమ్మేళన సభ విజయవంతం కావడంతో ఆ పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నిండుకుంది. ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా కడప తెలుగుదేశం పార్టీ పార్లమెంటు సభ్యులు భూపేష్ రెడ్డిహాజరయ్యారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల నుండి ఉమ్మడి శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావడంతో సభా ప్రాంగణం కిక్కిరిసింది. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ వారి తనయుడు యువ నాయకుడు రితీష్ రెడ్డి నియోజకవర్గ బిజెపి అసెంబ్లీ అభ్యర్థి రోశన్నలు హాజరయ్యారు. రితీష్ రెడ్డి తన ప్రసంగంలో మాటలు తూటాలు పేల్చడంతో కార్యకర్తలు పెద్ద ఎత్తున హర్షాధిరేఖాలు వ్యక్తం చేశారు. రితీష్ ప్రసంగం వైసీపీ పాలకులపై విరుచుకుపడడం కనిపించింది. బిజెపి అసెంబ్లీ అభ్యర్థి రోశన్న మాట్లాడుతూ తనను నమ్మి నియోజకవర్గ బాధ్యతలు అప్పగించిన పార్టీ అధినేతకు బిజెపి ,టిడిపి , జనసేన నాయకులకు మరియు మాజీ ఎమ్మెల్యే విజయమ్మకు , యువ నాయకుడు రితీష్ రెడ్డి లకు రుణపడి ఉంటానని చెప్పినారు. అలాగే పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు నడుచుకుంటానని రోశన్న స్పష్టతనిచ్చిన సమయంలో సభ కరతాల ధ్వనులతోమార్మోగింది .అనంతరం మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మాట్లాడుతూ టిడిపి క్రమశిక్షణకు మారుపేరని రితీష్ రెడ్డి లో ఉండే సహజ సిద్ధ మైన ఓర్పు సహనాల్లనుకార్యకర్తలు కూడా పదేపదే చెప్పడం వినిపించింది . సబా ప్రాంగణానికి రితీష్ చేరుకోగానే కార్యకర్తలు ఆయనతో కరచాలనం చేసేందుకు పోటీలు పడడంతో అడుగులు ముందుకు పడేందుకు సమయం పట్టింది. కార్యకర్తల వద్దకు తానే వస్తున్నా నాని రితీష్ చెప్పి అందరి దగ్గరికి వెళ్లి కలియతిరుగుతూ అందర్నీ పేరుపేరునా ఆప్యాయంగా పలకరించారు. వక్తులు తమ ప్రసంగాలలో రోశన్న మరియు కడప ఎంపీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి యువ నాయకుడు భూపేష్ రెడ్డి కూడావిజయం సాధించి తీరుతారనిచెప్పిన ప్రతిసారి కార్యకర్తలలొ పెద్ద ఎత్తున స్పందన లభించింది .మొత్తంగా బిజెపి, జనసేన ,తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో జోష్ పెరిగిందని చెప్పవచ్చు. అలాగే గత కొన్ని రోజులుగా అసెంబ్లీ అభ్యర్థి విషయమై హల్చల్ చేస్తున్న నియోజకవర్గ అభ్యర్థంపై కొనసాగుతున్న గందరగోళానికి ఈ ఆత్మీయ సభ తెరదించినట్లు అయిందని కార్యకర్తలు వక్తలు వ్యాఖ్యానిస్తున్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు శశిభూషణ్ రెడ్డి,బిజెపి జిల్లా పార్లమెంట్ సభ్యులు బొమ్మన సుబ్బరాయుడు, జనసేన నాయకులు సుంకర శ్రీనివాస్, రమేష్, టిడిపి పట్టణ అధ్యక్షుడు గుర్రంపాటి వెంగల్ రెడ్డి కళాశాల ఏవో సుధాకర్ రెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, శివయ్య స్వామి,సీనియర్ నాయకులు కే.వి. సుబ్బారెడ్డి,మరియు నియోజకవర్గంలో ఏడు మండలాల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒక్కసారి గెలిపించండి మీ రుణం తీర్చుకుంటా : పుట్టా



ఖాజీపేట, మేజర్‌న్యూస్: ఖాజీపేట మండలం బి కొత్తపల్లి పంచాయతీ కుమ్మరి కొట్టాలు గ్రామంలో శనివారం మైదుకూరు నియోజకవర్గం ఎన్డీఏ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ – భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ ఇల్లు ఇల్లు తిరుగుతూ ప్రజలతో మాట్లాడుతూ నేను రెండుసార్లు ఓడిపోయానని ఈసారి ఒక్కసారి నన్ను గెలిపించండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి మీ రుణం తీర్చుకుంటానని స్థానిక ప్రజలకు తెలియచేశారు. పుట్టా సుధాకర్ యాదవ్ గడప గడపకు తిరుగుతూ తెలుగుదేశం పార్టీ విడుదల చేసినటు వంటి మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ గ్యారంటీలను కరపత్రాల ద్వారా ఇం టింటికి వెళ్లి పథకాల గురించి బీసీ డిక్లరేషన్ గురించి వివరించారు. తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రాగానే మహాశక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి ఇంటికి దీపం పథకం క్రింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఆడబిడ్డ నిది కింద 18 సంవత్సరాల నిండిన ప్రతి స్త్రీకి 1500 చొప్పున ప్రతినెల అకౌంట్‌లో జమచేయడం,ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అందరికీ 15 వేల రూపాయలు తల్లికి వందనం కింద జమాచేయడం,అన్నదాత పథకం క్రింద రైతులకు సంవత్సరానికి 20 వేల రూపాయలు రైతుల అకౌంట్ కు జమచేయడం జరుగుతుందని అదేవిధంగా బిసి డిక్లరేషన్ లో భాగంగా బీసీలకు 50 సంవత్సరాలకే రూ. 4000లు పెన్షన్ పథకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, ఎంపిటిసి భాస్కర్ రెడ్డి, ఐటిడిపి మండల కన్వీనర్ పాపన మల్లికార్జున రెడ్డి, నాగ శివారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ లు నంద్యాల సుబ్బయ్య వీరయ్య, పుల్లయ్య నాయుడు, దాసరి శ్రీనివాసులు, దామోదర్ రెడ్డి, రామసుబ్బయ్య, గోవిందు సుబ్బయ్య, శివారెడ్డి, నాగేష్, ముత్తూరు రఘురాం రెడ్డి రమణ, కృష్ణ యాదవ్ మామిళ్ళకృష్ణారెడ్డి, బుజ్జిరెడ్డి, రెడ్యం వెంకట రామిరెడ్డి, హరినాథ్ రెడ్డి, సర్పంచ్ వెంకట సుబ్బయ్య, జానకిరామ్, రమేష్ నాయుడు గంగవరం కిషోర్ రెడ్డి, తదితర తెదేపానేతలు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు..


సూర్య
www.SURYAA.com

గత 17 సంవత్సరాల నుంచి దిగ్విజంగా నడుపబడుతున్న

సూర్య దినపత్రికకు విలేకరులు కావలెను

కడప జిల్లా - కడప, కోటిరెడ్డి సర్కిల్, కలెక్టరేట్, ఎర్రముక్కపల్లి, రిమ్స్, అగ్రికల్చర్, కడప క్రైం, దువ్వూరు, ప్రొద్దుటూరు అర్బన్, ప్రొద్దుటూరు క్రైం, చాపాడు, మైలవరం, పెద్దముడియం, జమ్మలమడుగు టౌన్, సింహాద్రిపురం, తొండూరు, లింగాల, వేముల, చక్రాయపేట, వీరపునాయునిపల్లె.

అన్నమయ్య జిల్లా, పీలేరు నియోజకవర్గం : పిటిఎం, కలికిరి, వాయల్పాడు, కలకడ, గుర్రంకొండ

సంప్రదించాల్సిన నెంబర్లు : 9177345622, 8897594213, 9491490468

# పేదవాడు ఇంటి జాగా కోసం ఇక్కట్లు

## కనికరించని రెవెన్యూ యంత్రాంగం

బద్వేలు మేజర్‌న్యూస్: వందల ఎకరాలు కబ్జాదారులు కబ్జా చేస్తున్న ఖండించాల్సిన రెవెన్యూ యంత్రాంగమే కబ్జాకు సహకరిస్తున్న వైనం. కబ్జా చేయండి మీకెంత మాకెంత అంటున్న సి. కొత్తపల్లె పొలం వీఆర్వో జగదీశ్వర్ రెడ్డి,సర్వేనెంబర్ మేము ఇస్తాం మీరు కబ్జా చేయండి మా వాటా ఎంత అంటున్న బద్వేలు రెవెన్యూ కార్యాలయం.బద్వేలు మున్సిపాలిటీ పరిధిలో సి.కొత్తపల్లె పొలం వందల ఎకరాలు గురవుతున్న పట్టించుకోని రెవెన్యూ యంత్రాంగం కబ్జాకు గురైన పొలాలను సిపిఐ బద్వేలు పట్టణ సమితి పర్యటించడం జరిగింది ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టుపార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు.వి.వీరశేఖర్ మాట్లాడుతూ బద్వేలు పట్టణంలో రెండు సెంట్లు జాగా కోసం పేదవాడు గుడిసె వేసుకొని నీళ్లు లేకపోయినా కరెంటు లేకపోయినా ఎండకు వానకు మాకు రెండు సెంట్లు జాగా ఉంటే చాలు మహాప్రభు అంటూ సంసారాలు చేస్తున్న రెవెన్యూ అధికారులు ఏమాత్రం కనికరం లేకుండా వాటిని కూల్చివేసి కాల్చివేసి నిరుపేదల కడుపుకొట్టేటువంటి ప్రయత్నం చేస్తూ నిరుపేదలకు రెండు సెంట్లు జాగా ఇవ్వలేని రెవెన్యూ యంత్రాంగం వందలాది ఎకరాలు కబ్జాకు గురవుతున్న ఎందుకు పట్టించుకోవడం లేదు దాని వెనక ఉన్న ఆంతర్యం ఏమిటి అని పేదవాడి గుడిసెలను హుటాహుటిన పోలీసు యంత్రాంగం రెవెన్యూ యంత్రాంగం కబ్జాదారులతో కలిసి కూల్చి వేయడానికి ఆగ మేఘాల మీద వస్తూ కూల్చివే స్తున్నారు అదే ఎకరాలు ఎకరాలకు కబ్జా అవుతున్న వారి జోలికి పోవడం లేదని సి.కొత్తపల్లి పొలం సర్వేనెంబర్ 54 నుండి 82 వరకు వందల ఎకరాలు కబ్జా చేసి కంచెలు వేసి రేకుల షెడ్లు వేస్తుంటే ఈ రెవెన్యూ యంత్రాంగం ఈ పోలీసు యంత్రాంగం ఎక్కడ దాక్కొని ఉందో సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు పట్టా లేకపోయినా ఆన్లైన్ లేకపోయినా నకిలీ పట్టాలు సృష్టించి



దర్జాగా కబ్జా చేస్తా ఉంటే కబ్జాదారులకు రెవెన్యూ కార్యాలయం కొమ్ముకాస్తూ మీకేంటి మాకేంటి అని స్థానిక వీఆర్వో జగదీశ్వర్ రెడ్డి కనుసన్నలలో వందలాది ఎకరాలు కబ్జాకు గురికావడం వెనక అధికార పార్టీ బలం ఆర్థిక బలమే కారణమని ఆయన అన్నారు తక్షణం వీఆర్వో జగదీశ్వర్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని కబ్జాకు గురైన వందల ఎకరాల భూమిని రెవెన్యూ యంత్రాంగం కాపాడాలని లేనిపక్షంలో ఎన్నికల అనంతరం సి.కొత్తపల్లె పొలం కాపాడు కోవడం కోసం ప్రత్యేక ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి పి.బాలు. జిల్లా సమితి సభ్యులు పడిగె వెంక టరమణ. డిహెచ్పిఎస్ నాయకులు రవణ. యువజన నాయకులు భరత్.పట్టణ నాయకులు నాగసుబ్బయ్య,మునగల సుబ్బరాయుడు,వెంకటేష్ శీను,రవి తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట

### వైయస్సార్ మహిళా పట్టణ అధ్యక్షురాలు లేబాక సుజాతమ్మ



రాజంపేట, మేజర్‌న్యూస్: జగనన్న ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తున్నారని వైఎస్ఆర్ మహిళ పట్టణ అధ్యక్షురాలు లేబాకు సుజాతమ్మ తెలిపారు. శనివారం రాజంపేట పట్టణంలోని ఒకటవ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మునాఫ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో రాజంపేట పట్టణ వైయస్సార్ మహిళా అధ్యక్షురాలు లేపాక సుజాతమ్మ మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డిని, పార్లమెంటు అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజల్ని కోరారు. ప్రతి పథకం మహిళలకే వర్తింప చేసిన జగనన్నకు మళ్ళీ ముఖ్యమంత్రిగా చేయాలని ఆమె కోరారు. అమ్మ ఒడి, చేయూత, ఆసరా, విద్యా దీవెన, ఇంటి పట్టాలు, నాడు నేడు, డ్వాక్రా రుణాల మాఫీ, నవరత్నాలు లాంటి ఎన్నో పథకాలను తీసుకుని వచ్చి పేద ప్రజలకు మేలు చేశారని మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి చేయాలని ఆమె ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచార కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ పట్టణ అధ్యక్షులు జైవీ కృష్ణ యాదవ్, స్థానిక ముస్లిం నాయకులు ఎస్.ముజఫర్ అహ్మద్, ఇనాయతుల్లా, ఆరిఫ్ నాసిర్, షేక్ గౌస్ బాషా, పి మహబూబ్ ఖాన్, షేక్ హైదర్ బాషా, లేబాక రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ మాసం పురస్కరించుకొని 50 మందికి రంజాన్ తోఫా పంపిణీ




ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: దివ్యాంగుల కుటుంబాలకు రంజాన్ తోఫా మరియు మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్లో పంపిణీ చేశారు. ఆంధ్రప్రదేశ్ మదర్ థెరిసా దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడుషాకీర్ హుస్సేన్, ఒక్కొక్క కిట్టు మరియు దివ్యాంగులకు ఇవ్వడం జరిగింది ఈ పవిత్ర రంజాన్ మాసంలో నిరుపేద హిందువులు ముస్లిం ఏ ఒక్కరు డబ్బు లేని కారణంగా ఈ వేడుకకు దూరం కాకూడదని గొప్ప మనసుతో ఆలోచించి దివ్యంగుల కుటుంబాలకు చేయూత 50 మంది కుటుంబాలకు నిత్యవసర సరుకులు వారికి ఎంతో ఉపయోగపడతాయని ,ఇటువంటి కార్యక్రమం ప్రతి ఒక్కరూ చేపట్టాలని రంజాన్ మాసం పండుగ బాగా జరుపుకోవాలని షాకీర్ హుస్సేన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎద్దు సుబ్బరాయుడు మహమ్మద్ భాషా వెంకటసుబ్బయ్య హనుమంతు అల్తాఫ్ భద్రుడు గురు ప్రసాద్ రెడ్డి వెంకటలక్ష్మి కేశవలక్ష్మి దివ్యాంగులు పాల్గొన్నారు.

## డిఎస్సీ నిర్వహించని ప్రభుత్వం

### విద్యార్థి యువజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిఎం ఓబులేసులు



కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్: వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో డిఎస్సీ యువత నిరుద్యోగుల య్యారని, నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ షేక్ సిద్దిక్ , గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి ఎం ఓబులేసులు ఆరోపించారు శనివారం నగరంలోని ఆ సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు ఎన్నికల కోడ్ రావడం తో డిఎస్సి నిరుద్యోగులు నయ వంచనకు గురి అయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు జగన్ ప్రభుత్వం 5 ఏళ్లలో ఒక్క డిఎస్సీని కూడా నిర్వహించలేదని మండిపడ్డారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 23 వేల ఉద్యోగాలతో మెగా డిఎస్సీ ఇస్తామని చెప్పి ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంలో నోటిఫికేషన్ ఇచ్చి నిరుద్యోగులు ప్రిపేర్ అవ్వడానికి సమయం ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారని వాపోయారు ఎన్నికలు సమీపిస్తు న్నాయని తెలిసి కూడా భర్తీ చేసే ఉద్దేశ్యం లేక డిఎస్సీ అభ్యర్థులకు మోసం చేసిందని ధ్వజమెత్తారు రానున్న ఎన్ని కల్లోజగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ఓటు అనే ఆయు ధంతో బుద్ధి చెప్పాలని కోరారు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు



సంబేపల్లి– మేజర్‌న్యూస్: కర్నూలు చిత్తూరు జాతీయ రహదారిలోని గుట్టపల్లి గ్రామం బావుల కాడపల్లి క్రాస్ వద్ద శనివారం ఇండికా కారు ఢీకొన్న సంఘటనలో వెంకటేశ్వర అనే వ్యక్తికి గాయాలయ్యాయి వివరాల మేరకు గుట్టపల్లి కస్పాకు చెందిన వెంకటేశ్వర్లు తన ద్విచక్ర వాహనంలో పొలం వద్దకు వెళ్ళుచుండగా బావులు కాడపల్లి క్రాస్ వద్ద మలుపు తిరుగుతుండగా పీలేరు వైపు నుండి రాయచోటి వైపు వెళుతున్న ఇండికా కారు ఢీకొనడంతో గాయాలయ్యాయి గాయపడ్డ వ్యక్తిని చికిత్స నిమిత్తం రాయచోటి ఆస్పత్రికి తరలించారు.

## ప్రజల దాహార్తిని తీరుస్తున్న మల్లే ఓబయ్య యాదవ్



ఖాజీపేట మేజర్‌న్యూస్: ఖాజీపేట మండలం భూమాయ పల్లె పంచాయతీ ముత్తలూరుపాడు గ్రామంలోని ప్రజలు గత కొన్ని రోజులుగా నీటి సమస్యను ఎదుర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న వైసీపీ నాయకులు మల్లె ఓఓయ్య యాదవ్ తమ సొంత నిధులతో ట్యాంకర్ల ద్వారా గ్రామ ప్రజల దాహం తీరుస్తున్నారు. వేసవికాలంలో ప్రజల నీటి కష్టాలు తీర్చిన మల్లె ఓవయ్య యాదవ్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## పాలిటెక్నిక్ కళాశాలలో ఉచిత శిక్షణ

రాజంపేట మేజర్‌న్యూస్ : రాజంపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏప్రిల్ ఒకటి నుంచి ఉచిత శిక్షణ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ వై.సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాలీటెక్నిక్ ప్రవేశం కొరకు రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ ఏప్రిల్ 27 తేదీన నిర్వహించు పాలీసెట్ 2024 ప్రవేశ పరీక్షకు గాను ఏప్రిల్ 5వ తారీకు లోగా దరఖాస్తు చేసుకోవాలని, పట్టణ మరియు గ్రామీణ పేద మధ్య తరగతి విధ్యార్థులకు ఉచిత పాలీసెట్ శిక్షణ తో పాటు స్టడీమెటీరియల్ కూడా ఉచితంగా ఇస్తామన్నారు. ఏప్రిల్ ఒకటవ తేదీ సోమవారం నుంచి స్థానికప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిష్ణాతులైన ఉపాధ్యాయులచే శిక్షణ నిర్వహిస్తునట్లు ప్రిన్సిపల్ డాక్టర్ వై. సుధాకర్ తెలిపారు. ఈ శిక్షణ పొందగోరు వారు పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థిని, విద్యార్థులు ఏప్రిల్ ఒకటవ తేదీన తమ పదవ తరగతి హాల్ టికెట్, ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజు ఫోటోతో కార్యాలయంలో సంప్రదించవలసిందిగా తెలిపారు. ఈ శిక్షణలో మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీలలో ప్రాథమిక అంశాలను బోధించి ఆబ్జెక్టివ్ తరహాలో పరీక్షలు నిర్వహిస్తామన్నారు. విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించు కోవాలన్నారు. ఇతర సందేహాల కొరకు యన్. రాజా (లెక్చరర్ ఇన్ మాథ్యమాటిక్స్), 9618383822 ఫోన్ నెంబర్లో సంప్రదించాలాన్నారు.

## వైభవంగా సీతారాముల కళ్యాణం



అట్లూరు, మేజర్‌న్యూస్: అట్లూరు మండలం లోని కామసముద్రం గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలో నూతన రామాలయ విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమంలో వరుసగా మూడు రోజులు నిర్వహించిన కార్య క్రమాలలో భాగంగా చివరి రోజున శనివారం వేదపండితుల మంత్రో చ్ఛారణల మధ్య గ్రామస్తులు సీతారాముల కళ్యాణాన్ని వైభవంగా నిర్వ హించారు గ్రామంలోని మహిళలు మంగళ హారతులతో ప్రతి ఇంటి నుండి పసుపు, కుంకుమ, టెంకాయను తీసుకువచ్చి శ్రీరామచంద్రున్ని , సీతమ్మను దర్శిం చుకుని పూజలు చేశారు జైశ్రీరామ్.. జై జై శ్రీరామ్ అంటూ ఆలయ పరిస రాలు మార్మోగాయి అనంతరం మధ్యాహ్నం అక్కడికి వచ్చిన భక్తులకు గ్రామ స్తులు అన్నదానం ఏర్పాటు చేశారు అదేవిధంగా రాత్రికి సాంస్కృతిక కార్య క్రమంలో భాగంగా కోలాటం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కామ సముద్రం సర్పంచ్ ఆర్ వెంకట సుబ్బారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సుబ్బారెడ్డి, శేషారెడ్డి, మీనాక్షి రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు

## వేసవిలో చలివేంద్రం ఎంతో ప్రయోజయం: ఆర్డీవో



బద్వేలు మేజర్‌న్యూస్: బద్వేలు పట్టణంలోని మైదుకూరు రోడ్డులో శ్రీ మహాలక్ష్మి గోదాదేవి శ్రీ వేంకటేశ్వర స్వామి అభయ ఆంజనేయస్వామి దేవా లయం తరుపున దాతలు సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మంచినీటి చలి వేంద్రాన్ని ఆర్డీవో ఆకుల వెంకటరమణ ఆర్యవైశ్య వర్ధక సంఘం అధ్య క్షులు కే.వి.సుబ్బారావు ఏపీయు డబ్ల్యూజే అధ్యక్షులు భూమిరెడ్డి వెంకటేష్, ప్రముఖ వ్యాపారవేత్త తులసి వెంకటశివ నారాయణతో పాటు పలువురు చేతుల మీదుగా ప్రారంభం చేశారు గత ఐదు సంవత్సరాలుగా బద్వేలు ప్రాంతంలో రెండు చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల దాహార్తి తీర్చుట కొరకు దాతల సహకారంతో చలివేంద్రాలని ఏర్పాటు చేయడం సంతోష్క రమని ఆర్డిఓ పలు వురు దాతలకు చలివేంద్రం ఏర్పాటుచేసిన నిర్వాహకు వల్లం కొండు వెంకట రమణ లకు వారు ప్రత్యేక అభినందనలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.జె. ఎస్.ఆర్ కళాశాల ప్రిన్సిపల్ బైసన్ శివశంకర్ రెడ్డి,శ్రీసాయి వెంకటేశ్వర ట్రేడర్స్ పబ్బతి సత్యనారాయణ,దాల్ మిల్ ఓనర్ కొలిశెట్టి నాగరాజా, తుమ్మలపెంట సురేష్ బాబు,కొలిశెట్టి చంద్రశేఖర్, ముచ్చర్ల సుధా కర్ రావు, కొలిశెట్టి సుబ్బారావు,చాటకొండు వెంకట సుబ్బయ్య, గోవిందు, మన్యం కోదండరామిరెడ్డి,మడకల రామిరెడ్డి, పెద్ది సుధాకర్, బ్రహ్మదేవుని యర్రంరెడ్డి, వాసవి క్లబ్ అధ్యక్షులు మేధాహల్ భార్గవ్ తో పాటు పలువురు పాల్గొన్న కార్యక్రమాన్ని ఆర్డిఓ ఆకుల వెంకట రమణ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు

## పెద్దయన కోసం ఎన్నికలలో పనిచేస్తాం



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: స్థానిక రాజుపాలెం మాజీ జెడ్పిటిసి మహేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి పెద్దయన కోసం ఎన్నికల్లో పనిచేస్తామని శనివారం సాయంత్రం పార్టీ శిబిరం వద్ద కలసిన యువకులు శోభనకుమార్,అద్భుత కుమార్, సందీప్,రాజకుమార్, సుశీల్, కుమార్, ప్రభాస్, శివ, ఓబులేసు, కిషోర్ మనీష్ సంజీవ లాజర్ తదితరులు పాల్గొన్నారు.

## పార్థించే పెదవుల కన్న సాయం చేసే చేతులు మిన్న
## నిరశ్రయలకు అన్నదానం చేసిన డా. నవజ్యోత్ రెడ్డి



ముద్దనూరు మేజర్ న్యూస్: ప్రముఖ డాక్టర్ నవజ్యోత్ రెడ్డి వారి నాన్నమ్మ చింతా సుభద్రమ్మ మొదటి వర్ధంతి సందర్భంగా మంగాపట్నం గ్రామం వద్ద నిర శ్రయలకు ఆశ్రమంలో లో దాదాపు 60 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్తించే పెదవుల కన్న సాయం చేసే చేతులు మిన్న అని , ఏదైనా కార్యక్రమం ఉన్న నిరశ్రయలకు అన్నదానం చేయాలని, అంతే కాకుండా తమకు చేతనైన సాయం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఫాదర్ ప్రత్యేక పార్తన చేశారు, ఈ కార్య క్రమం లో అంజి యాదవ్,సుధాకర్,రమణ సూర్య రిపోర్టర్ సుధాకర్ పాల్గొన్నారు.

## జగనన్న ప్రభుత్వంలో మహిళలకు పెద్ద పీట



రాజంపేట మేజర్ న్యూస్ :జగనన్న ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేయడం జరుగుతోందని వైయస్ఆర్సీపీ మహిళా పట్టణ అధ్యక్షురాలు లేబాక సుజాతమ్మ పేర్కొన్నారు. వైయస్ఆర్సీపీ అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డికి మద్దతుగా శనివారం ఆమె ఒకటవ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మునాఫ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి లను అత్యంత మెజారిటీతో గెలిపించాలని కోరారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి పథకాన్ని మహిళల ద్వారా వర్తింపజేస్తున్నారని, రానున్న ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు జే.వి కృష్ణ యాదవ్, ముస్లిం నాయకులు ఎస్.ముజఫర్ అహ్మద్, ఎస్.జి ఇనాయతుల్లా, ఆరిఫ్ నాసిర్, షేక్ గౌస్ బాషా, మహబూబ్ ఖాన్, షేక్ హైదర్ బాషా, లేబాక రమణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహాయంతో చలివేంద్రం ఏర్పాటు



ఖాజీపేట మేజర్‌న్యూస్: కడప – కర్నూల్ జాతీయ రహదారి ఖాజీపేట మండలం కుమ్మర కొట్టాలు గ్రామం భగత్ సింగ్ కాలనీ వద్ద అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో దాతలు చేసిన ఆర్థిక సహాయంతో ఉచిత మంచినీటి చలి వేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ వ్యాపారవేత్త బచ్చు సుబ్బారెడ్డి మల్లారెడ్డి హాజరై చలివేంద్రాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వేసవికాలం చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు దాహార్తి తీర్చడం చాలా సంతోషదగ్గ విషయం అన్నారు . అంతేకాకుండా అమ్మ సేవా సమితి నిర్వహిస్తున్న కార్య క్రమాల సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. చలివేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా హాజరైన వారికి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ చలివేంద్ర ప్రారంభోత్సవం కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థ ల ప్రతినిధులు బొంగు ప్రశాంత్,బైసాని రామ చంద్రా రెడ్డి, నియాజ్, ఇమ్మడి శెట్టి సతీష్ బాబు, వేములూరు మాలకొండయ్య, పాపన రాజశేఖరరెడ్డి, కృష్ణ, కోగటం కొండారెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## శంఖారావం కార్యక్రమంలో ఇంటింటి ప్రచారం - పట్టణ ప్రధాన కార్యదర్శి రాకెట్ రఫీ



మైదుకూరు మేజర్‌న్యూస్: తెలుగుదేశం జాతీయ పార్టీ పిలుపు మేరకు మైదుకూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి టిటిడి మాజీ చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ గారి ఆదేశాలతో శంఖారావం కార్యక్రమంలో భాగంగా మైదు కూరు మున్సిపాలిటీ పట్టణ ప్రధాన కార్యదర్శి రాకెట్ రఫీ మరియు బూత్ ఇన్చార్జ్ కాసింపీరా, సీనియర్ నాయకులు రామారావు, మెడికల్ షరీఫ్, షఫీ, రెడ్డి భార్గవ్ అధ్వర్యంలో 103 బూత్ నందు డోర్ టు డోర్ కార్య క్రమం నిర్వహించి వార్డ్ ప్రజలతో మమేకం అయ్యి బాబు గారి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి మరియు మైదుకూరు నియోజకవర్గానికి అభివృద్ధి చేసిన నేత రాబోవు కాలంలో మైదుకూరుని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించే నాయకుడు పుట్టా సుధాకర్ యాదవ్ గారి సైకిల్ గుర్తుపై ఓటు వేసి వేయించి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## ఐటీ, ఈడీ, సిబిఐ కీలుబొమ్మలు
## డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె మేజర్‌న్యూస్:దేశంలోని ఐటీ, ఈడీ, సిబిఐ సంస్థలు బిజెపి చేతిలో కీలుబొమ్మలని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. శనివారం ఆయన వేంపల్లెలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల వేళ మోడీ ప్రభుత్వం ఆదాయపు పన్ను శాఖ ద్వారా కాంగ్రెస్, సిపిఐ తదితర విపక్షాలపై పన్ను ఉగ్రవాదానికి పాల్పడడం దుర్మార్గమన్నారు. ఇప్పటికే కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ కు సంబంధించిన రూ.270 కోట్లు దాదాపు 11 బ్యాంకు ఖాతాలను స్తంభింప చేయడమే కాకుండా అందులో నుంచి ఆదా యపు పన్ను శాఖ రూ.135 కోట్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే రూ. 1823 కోట్లు కాంగ్రెస్, రూ. 11 కోట్లు సిపిఐ పార్టీకి డిమాండ్ నోటీసులు పంపడం దారుణమన్నారు. ఎన్నికల ప్రత్యర్థి రాజకీయ పార్టీలను ఆర్థికంగా దెబ్బతీసి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ఇబ్బంది పెట్టాలన్న బిజెపి దుష్టబుద్ధి స్పష్టమవుతుందని తులసిరెడ్డి అన్నారు. ఈ చర్య ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరమని, మోడీ ప్రభుత్వం క్రమేణ నియంతృత్వం వైపు ప్రయాణి స్తుందన్నారు. బిజెపిది అధర్మ యుద్ధమని తొండాట అని మండి పడ్డారు. ఆంగ్లేయులనే దేశం నుండి తరిమికొట్టిన కాంగ్రెస్ పార్టీ ఉడత ఊపులకు బెదరదన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు బిజెపికి తగిన గుణపాఠం చెప్పక తప్పదని తులసిరెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ధృవకుమార్ రెడ్డి, డాక్టర్ సుబ్రమణ్యం, రామకృష్ణ, బాబు, నరసింహారెడ్డి, ఉత్తన్న, సుబ్బ రాయుడు, వినయ్, రాజా, వేమయ్య, వెంకటేష్, మహబూబ్ బాషా తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.